

నేటి దినపత్రిక

# సూర్య

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

www.suryaa.com

శుక్రవారం 30-5-2025 పేజీలు: 14


## వీఎంఆర్డీఏ ఇంజనీరింగ్‌లో
# ఆధిపత్య పోరు




- ఒకరిపై ఒకరు కత్తులు
- పట్టు కోసం అధికారుల ప్రయత్నాలు
- ఆగస్టు వరకు సెలవుపై వెళ్లిన చీఫ్ ఇంజనీర్
- ఇంచార్జ్‌గా ఎవరికీ బాధ్యతలు అప్పగించకపోవడం గమనార్హం

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీఎంఆర్‌డీఏ) ఇంజనీరింగ్ విభాగంలో ఆధిపత్య పోరు తారా స్థాయికి చేరింది. అధికారుల మధ్య సమన్వయలేమి విభాగానికి శాపంగా పరిణమించింది. బయటకు కలివిగా ఉంటూనే.. లోపల మాత్రం కత్తులు దూసుకుంటున్నారు. విభాగంలో పెత్తనం చెలయించడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఉన్నతాధికారుల వద్ద ఒకరిపై ఒకరు బురద జల్లుకుంటున్నారు. దీన్ని కొంత మంది కాంట్రాక్టర్లు, సిబ్బంది తమకు అవకాశంగా మలుచుకుంటున్నారు. ఇదిలా ఉంటే వీఎంఆర్‌డీఏ చీఫ్ ఇంజనీర్ వినయ్‌కుమార్ సెలవుపై వెళ్లినప్పటికీ.. (తరువాయి 2వ పేజీలో)

# వారే వర్క్ ఇన్‌స్పెక్టర్లు.. వారే కాంట్రాక్టర్లు




- జీవీఎంసీ అవుట్ సోర్సింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ల దందా
- దశాబ్ది కాలానికి పైగా ఒకే చోట విధులు
- జీతం రూ.12 వేలే.. ఆడి కార్ మెయింటెన్సులు
- కుటుంబ సభ్యుల పేర్ల మీద కాంట్రాక్టు పనులు
- అత్యవసర పనులు పేరుతో తమ వారితోనే నిర్వహణ
- రెండు చేతులా సంపాదిస్తున్న నీటి సరఫరా విభాగం వర్క్ ఇన్‌స్పెక్టర్లు
- అందరికీ ముడుపులు ముట్టజెపుతుండడంతో నోరెత్తని అధికారులు

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

వారు అవుట్ సోర్సింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్లు.. జీతం రూ.12 వేలు.. కానీ రూ.40 లక్షలు విలువ చేసే ఆడి కార్ మెయింటేన్ చేస్తుంటారు. చీఫ్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వీరి ముందు దిగదుడుపే. కమీషనర్లు, సీఈ, ఎస్ఈలు వస్తుంటారు.. పోతుంటారు. కానీ వీరు మాత్రమే లోకల్. దశాబ్ది కాలానికి పైగా ఒకే చోట విధులు నిర్వర్తిస్తున్నా.. ఏ ఒక్కరూ కదల్చలేకపోతున్నారు. 15 ఏళ్లుగా ఒకే చోట చక్రం తిప్పుతున్నారు. వీరే కాంట్రాక్టర్ల అవతారమెత్తి.. అత్యవసర మరమ్మతుల పేరుతో రూ.లక్షలకు లక్షలు పనులు చేసినట్లు చూపించి భారీగా వెనకేసుకుంటున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇదీ జీవీఎంసీ నీటి సరఫరా విభాగంలో అన్ని జోన్లలో వర్క్‌ఇన్‌స్పెక్టర్ల పరిస్థితి.

### 15 ఏళ్లు ఒకే చోట విధులు

నీటి సరఫరా విభాగంలో అవుట్ సోర్సింగ్ విధానంలో 15 ఏళ్ల క్రితం వర్క్ ఇన్‌స్పెక్టర్లను నియమించారు. వీరికి రూ.12 వేలు వేతనం అందిస్తున్నారు. కానీ వీరి మెయింటెన్స్ ముందు ఇంజనీరింగ్ ఉన్నతాధికారులు కూడా నిలువలేరు. ఏళ్ల తరబడి ఒకేచోట పాతుకుపోవడంతో వీరి ఆగడాలకు అంతు లేకుండా పోతోంది. స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి ఉన్నతాధికారుల వరకు ప్రతి ఒక్కరినీ మచ్చిక చేసుకున్నారు. ఆయా జోన్లలో వారు ఆడిందే ఆటగా చెలరేగిపోతున్నారు. జీవీఎంసీ కమిషనర్లు, చీఫ్ ఇంజనీర్లు, ఎస్ఈ, ఈఈ, డీఈ, ఏఈలు మారుతున్నప్పటికీ.. వీరిని మాత్రం ఏ ఒక్కరూ కదల్చలేకపోతున్నారు. కనీసం పక్క జోన్లకు కూడా వెళ్లడం లేదు. దీంతో వీరి దంగా శృతిమించుతోంది.

### కాంట్రాక్టర్లుగా అవతారమెత్తి..

నీటి సరఫరా విభాగంలో పలువురు వర్క్ ఇన్‌స్పెక్టర్లు కాంట్రాక్టర్లుగా అవతారమెత్తినట్లు తెలుస్తోంది. వీరి భార్య, సోదరుడు, ఇతర కుటుంబ సభ్యుల పేర్ల మీద కాంట్రాక్టర్ రిజిస్ట్రేషన్ చేయించేశారు. అత్యవసర మరమ్మతుల పేరుతో వారి కుటుంబ సభ్యుల (తరువాయి 2వ పేజీలో)

# విశాఖ పోలీసులకు హైకోర్టు మొట్టికాయలు..?




- సివిల్ కేసులలో తల దూర్చవద్దంటూ హైకోర్టు ఆగ్రహం
- పీఎల్సీఎఫ్ నిర్వహిస్తున్న పోలీసులపై కోర్టు ఆగ్రహం..?
- విశాఖ పోలీసుల తీరుపై హైకోర్టు మండిపాటు
- పీఎల్సీఎఫ్ పేరుతో సివిల్ కేసులు మీరే పరిష్కరిస్తే కోర్టులు ఎందుకు..!
- న్యాయస్థానం పోలీసులకు సూటి ప్రశ్న!!
- సివిల్ కేసులు కోర్టు పరిష్కరిస్తాయి - పోలీసులు తలదూర్చద్దు!!
- పీఎల్సీఎఫ్ లో న్యాయం జరగకపోవడంతో న్యాయస్థానం ఆశ్రయించిన బాధితులు
- భీమిలీ కేసులో కోర్టు సీరియస్!
- పోలీసుల వ్యవహార శైలిపై బాధితుల ఆగ్రహం

2వ పేజీలో

# జీవీఎంసీ కమిషనర్‌గా తేజ్ భరత్!
## త్వరలో జీవో విడుదల



(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

గ్రేటర్ విశాఖ నగరపాలక సంస్థ కొత్త కమిషనర్ గా తేజ్ భరత్ నియమితులు అవుతున్నట్టు తెలిసింది. జీవీఎంసీ కి గడిచిన ఐదు నెలలుగా కమిషనర్ లేని సంగతి తెలిసిందే. గతంలో జీవీఎంసీ కమిషనర్ గా పనిచేసిన సంపత్ కుమార్ ను రాష్ట్ర ప్రభుత్వం సిడిఎంఈకి బదిలీ చేసింది. ఆ తర్వాత జీవీఎంసీ కమిషనర్ నియామకంలో తీవ్ర జాప్యం జరిగింది. వివిధ కారణాలవల్ల కమిషనర్ నియామకాన్ని వాయిదా వేస్తూ వస్తోంది ప్రభుత్వం. కాగా జీవీఎంసీకి కొత్త కమిషనర్‌గా అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ నియమితులు అవు తారంటూ గత కొద్ది రోజులుగా ప్రచారం జరిగింది. కానీ అనివార్య కార ణాలవల్ల ఆ నియామకం జరగలేదు. ఐఏఎస్ అధికారులలో మంచి పేరు ఉన్న దినేష్ కుమార్ ను మరొక కీలక పదవిలో నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఇది ఇలా ఉండగా 2014-19 సంవత్సరాల మధ్య విశాఖ ఆర్డీవో గా పని చేసి, ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ మెప్మా కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న తేజ్ భరత్ ను జీవీఎంసీగా కమిషన్ గా నియ మించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ నియా మకానికి సంబంధించి వచ్చే వారంలో ఉత్తర్వులు జారీ అవుతాయని తెలుస్తోంది.

# విశాఖ పోలీసులకు హైకోర్టు మొట్టికాయలు

(మేజర్ న్యూస్, విశాఖ క్రైం)

సివిల్ వివాదాల్లో పోలీసులు తలదూర్చి ఫిర్యాదుదారులపై బెదిరింపులకు దిగుతున్నారన్న విమర్శలు పెరిగిపోతున్నాయి. ఎవరో ఒకరు పక్క అనుకూలంగా వ్యవహరిస్తూ మరొకరికి అన్యాయం చేస్తున్నారు. ఈ కేసులలో రెండు వర్గాలనుంచి కూడా పోలీసులు దండిగా లంచాలు తీసుకుంటున్నారు. విశాఖలో సుమారుగా కొన్ని పోలీస్ స్టేషన్లలో ఇదే పంచాయతీ నడుస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. ఎక్కువగా భూపంచాయతీలకు సంబంధించి పోలీసులు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ కేసులలో ఆదాయం ఎక్కువగా వస్తూ ఉండటంతో సివిల్ కేసులు అయినప్పటికీ వాటిలో తలదూర్చి అడ్డగోలుగా సంపాదిస్తున్నారు. విషయం సిపి దృష్టికి వచ్చిన అటువంటి పోలీస్ స్టేషన్ లపై ఈ వివాదాలలో ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసు అధికారులపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. భీమిలి, ఆనందపురం, పీఎం పాలెం,పద్మనాభం, గోపాలపట్నం, వేపగుంట, గాజువాక వంటి ప్రాంతాలలో భూ వివాదాల కేసులు ఎక్కువగా పోలీస్ స్టేషన్లకు వస్తున్నాయి. సివిల్ కేసులలో పోలీసులు తల దూర్చరాదు అంటూ అటు సుప్రీంకోర్టు ఇటు హైకోర్టు చెప్పినప్పటికీ కూడా పోలీసులు పట్టించుకోకుండా తమకు నచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారు. సివిల్ కేసులలో ఆదాయం ఎక్కువ వచ్చే పోలీస్ స్టేషన్లోవైపు కొందరు పోలీసు అధికారులు మొగ్గు చూపుతున్నారు. ఆ పోలీస్ స్టేషన్లలోనే ఏరి కోరి మరి పోస్టింగ్లు వేయించుకుంటున్నారు. ఇందులో ఎక్కువగా రాజకీయ పోస్టింగులు ఉన్నాయనే ప్రచారం జరుగుతుంది.

**విశాఖ పోలీసులకు హైకోర్టు మొట్టికాయలు.!!.**

పీఎల్సీఎఫ్ ఏర్పాటుపై ఆక్షేపణ సివిల్ వివాదాల్లో పోలీసుల జోక్యాన్ని హైకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. సామరస్య రస్య పూర్వక పరిష్కారం అనే ముసుగులో భూవివాదాల్లో పోలీసుల జోక్యం సరికాదని తేల్చిచెప్పింది. భూవివా దాల పరిష్కార విషయంలో పోలీసులకు ఎలాంటి పాత్ర లేదని స్పష్టం చేసింది. వ్యక్తుల మధ్య భూవి వాదం తలెత్తితే సివిల్ ప్రొసీజర్ కోడ్(సీపీసీ) ప్రకారం వాటిని పరిష్కరించేందుకు సివిల్ కోర్టులున్నాయని గుర్తుచేసింది. ప్రీ లిటిగేషన్ కౌన్సిల్ ఫోరం (పీఎల్సీఎఫ్) ద్వారా భూవివాదాలు పరిష్కరిస్తే క్షక్షిదారులను గందరగోళానికి గురిచేయడమే కాకుండా అది మరిన్ని వివాదాలకు దారి తీస్తుందని స్పష్టంచేసింది. ఈ నేపథ్యంలో పీఎల్సీఎఫ్ లేదా మరో పేరుతో సివిల్ వివాదాలను పరిష్కరించే యత్నం చేయవద్దని విశాఖపట్నం పోలీసు కమిషనర్, భీమునిపట్నం స్టేషన్ హౌజ్ ఆఫీసర్ ను ఆదేశించింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వై. లక్ష్మణరావు ఇటీవల ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు.

**సివిల్ కేసులో పోలీసుల వేధింపులపై బాధితురాలు ఆవేదన..!**

ఓ సివిల్ కేసులో వృద్ధురాలైన ఓ బాధితురాలని విశాఖ పోలీసులు తరచుగా వేధించడంపై సదరు బాధితురాలు ఆవేదనకు గురయ్యారు. పోలీసులు కావాలని తరచుగా తనను పిలిపించి వేధిస్తున్నారంటూ ఆమె విశాఖపట్నం పోలీసులపై ఆరోపణలు గుప్పించారు. అవతల వర్గానికి పోలీసులు అనుకూలంగా వ్యవహరించి తన పట్ల నిర్దయగా ప్రవర్తించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. విశాఖ లాసన్స్ బే కాలనీకి చెందిన 74 ఏళ్ల సీరపు శ్యామల హైకోర్టులో వ్యాజ్యం వేశారు. భీమునిపట్నం పోలీసుల తరపున ప్రభుత్వ న్యాయవాది (జీపీ) వాదనలు వినిపిస్తూ కౌన్సెలింగ్ కోసమే పిలిచారని, హాజరుకావడానికి సుముఖంగా లేక పోతే రాకపోయినా ఇబ్బంది లేదన్నారు. భూవివాదంలో పోలీసుల పాత్రకు తావే లేదన్నారు. సామరస్య



పూర్వక పరిష్కారానికి పిటిషనర్ హాజరు కాకపోవడంతో కౌన్సెలింగ్ ప్రొసీజర్ ను మూసివేశామన్నారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి సివిల్ వివాదాల పరిష్కారానికి యత్నించవద్దని పోలీసులను ఆదేశించారు.

**సివిల్ కేసుల్లో భారీగా లంచాలు..**

సివిల్ కేసులలో పోలీసులు భారీగా లంచాలు తీసుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. పోలీస్ శాఖలో పలువురు లంచగొండి సిబ్బంది సివిల్ కేసులలో తల దూర్చి తమ చేతివాటం ప్రదర్శిస్తున్నారు. కొంతమంది చేస్తున్న తప్పులకు, ఇతర అధికారులు తలదించుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. ఇటీవల కాలంలో తరచూ కొందరు కానిస్టేబుళ్ల నుంచి డీఎస్పీ స్థాయి వరకు లంచాలు తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖకు చిక్కుతున్నారు. అయినప్పటికీ ఎటువంటి భయము లేకుండా యధావిధిగా అవినీతికి పాల్పడుతున్నారు. అక్రమాలు చేస్తున్నారు. తాము చేస్తున్న పనుల వల్ల పోలీసు శాఖకు చెడ్డ పేరును తీసుకువస్తున్నారు.

**లంచాల మత్తులో పోలీసులు..**

బాధితులకు అండగా నిలిచి, వారి సమస్యలు తీర్చే వారే ఇలా చేస్తున్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే వారి నుంచి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కార భావంతో పని చేయాల్సిన పోలీసులు లంచాల మత్తులో జోగుతున్నారు. కొందరు కానిస్టేబుళ్ల నుంచి డీఎస్పీ స్థాయి అధికారుల వరకు బాధితుల నుంచి లంచాలు వసూలు చేస్తున్నారు. బాధితులతో ముక్కు పిండి మరీ లంచాలు వసూలు చేస్తూ ఏసీబీ అధికారులకు పట్టుబడుతున్నారు. ఎక్కువ సివిల్ కేసులలో పోలీసుల దందా కొనసాగుతుంది. పోలీస్ కమిషనర్ దృష్టికి ఈ విషయాలు వచ్చినప్పటికీ కూడా ఆయన సరైన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. కొన్ని కీలక పోలీస్ స్టేషన్లలో ఎక్కువ వస్తు ఉంటాయి. ఈ కేసులే పోలీసులకు ఎక్కువ ఆదాయ మార్గాలుగా కనిపిస్తున్నాయి. అందుకే చాలా పోలీస్ స్టేషన్లలో కొందరు పోలీసులు సివిల్ కేసులలో తల దూర్చి రెండు వర్గాల నుంచి దండిగా లంచాలు గుంజుతున్నారు. ఇప్పుడు సివిల్ కేసుల విషయాలలో పోలీసులు తల దూర్చడంపై హైకోర్టు సీరియస్ అయింది. ఇటువంటి కేసులు మీరే పరిష్కారం చేస్తే ఇక కోర్టులు ఎందుకంటూ ప్రశ్నించింది. భూ వివాదాల్లో పోలీసుల జోక్యం సరికాదని తేల్చి చెప్పింది.

(మొదటి పేజీ తరువాయి)

## ఆధిపత్య పోరు

ఇంచార్జ్‌గా ఎవరికీ బాధ్యతలు అప్పగించకపోవడం గమనార్హం. విభాగంలో అంతర్గత విభేదాలు కారణంగానే ఇంచార్జ్ బాధ్యతలు ఎవరికీ ఇవ్వలేదన్న టాక్ వినిపిస్తోంది.

**పెత్తనం కోసం తాపత్రయం**

వీఎంఆర్‌డీఏలో ఇంజనీరింగ్ విభాగం అత్యంత కీలకం. ప్రస్తుతం వీఎంఆర్‌డీఏ చేపట్టిన రూ.వందల కోట్ల ప్రాజెక్టులను పర్యవేక్షిస్తోంది. టెండర్లు, ప్రాజెక్టులు, మాస్టర్‌ప్లాన్ రహదారులు ఇలా అనేక పనులు జరుగుతున్న సమయంలో అధికారుల మధ్య విభేదాలు ఉన్నతాధికారులకు తలనొప్పిగా మారింది. కీలకమైన, భారీగా మామూళ్లు వచ్చే టెండర్లు, నిర్వహణ ప్రాజెక్టుల పర్యవేక్షణ కోసం ఎప్పటికప్పుడు పోటీ పడుతూనే ఉంటున్నారు. వీరికి పనులు సర్దుబాటు చేయడం అధికారులకు సైతం ఇబ్బందులను తెచ్చిపెడుతోంది. వీరి ఆధిపత్య పోరు మధ్య కింది స్థాయి సిబ్బంది నలిగిపోతున్నారు.

**బాస్ లేని ఇంజనీరింగ్**

అత్యంత కీలకమైన ఇంజనీరింగ్ విభాగానికి బాస్ లేకుండాపోయారు. అనేక ప్రాజెక్టు, టెండర్లు, మాస్టర్ ప్లాన్ రహదారుల పనులు ప్రారంభమయ్యే సమయంలో చీఫ్ ఇంజనీర్ వినయ్‌కుమార్ సెలవు పెట్టారు ఆగస్టు వరకు వచ్చే అవకాశం లేదు. దీంతో ఆ విభాగానికి ఉన్నతాధికారులు లేరు. అతను తిరిగి వచ్చేంత వరకు ఇంచార్జ్‌ను నియమించాల్సి ఉంది. కానీ కమిషనర్ ఆ విషయంపై దృష్టి సారించలేదు. ఇంజనీరింగ్ విభాగంలో ఆధిపత్య పోరు, ఒకరిపై ఒకరు ఆరోపణలు, ప్రత్యారోపణల నేపథ్యంలోనే ఉన్నతాధికారులు సైతం కొంత ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం. అయితే కీలకమైన విభాగానికి చీఫ్ ఇంజనీర్ లేకపోవడంతో ఎవరు ప్రాజెక్టుల బాధ్యత తీసుకుంటారన్నది సస్పెన్స్‌గా మారింది. ఎస్ఈలు ఎవరికి వారు తమ ప్రాజెక్టు, నిర్వహణ పనులు చూసుకుంటున్నారు. విభాగాధిపతిగా వీరిలో ఒకరికి ఇంచార్జ్‌గా నియమించాల్సి ఉంటుంది. గతంలో సీఈ లేని సమయంలో భవానీశంకర్ ఇంచార్జ్‌గా వ్యవహరించారు. కానీ ఈసారి మాత్రం ఆ బాధ్యతలు ఎవరికీ అప్పగించకపోవడం గమనార్హం.

(మొదటి పేజీ తరువాయి)

## వారే కాంట్రాక్టర్లు



పేరు మీద ఉంటే సంస్థకే పనులు అప్పగించి వారే స్వయంగా ఆ పనులను పూర్తి చేసి రూ.లక్షల బిల్లులను తమ ఖాతాల్లోకి వేసుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇదే తరహా తంతు పెందుర్తి జోన్‌లో జరుగుతోంది. ఇక్కడి వర్క్ఇన్‌స్పెక్టర్ తన భార్య పేరుతో కాంట్రాక్టర్ రిజిస్ట్రేషన్ చేయించాడు. నీటి సరఫరా పనులను అత్యవసరంగా చేపట్టాలని ప్రతిపాదనలు తయారు చేసి, అధికారులతో ఒప్పించి, తన భార్య పేరు మీద ఉన్న కాంట్రాక్ట్ సంస్థకే పనులు అప్పగిస్తుండడం ఆనవాయితీగా మారిందన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఇలా ఆ జోన్‌లో దాదాపుగా అన్ని పనులు వీరే చక్కబెట్టుకుంటున్నారని అక్కడి సిబ్బందే చెవులు కొరుక్కుంటున్నారు. ఇతడి వేతనం రూ.12 వేలు అయినప్పటికీ.. ఆడి కార్ మెయింటేన్ చేస్తున్నట్లు సమాచారం. ఇతడిని పలుమార్లు పెందుర్తి నుంచి మార్చడానికి అధికారులు ప్రయత్నించినప్పటికీ ముడుపులు ముట్టజెప్పి ఇక్కడే కొనసాగుతున్నట్లు వాదనలు ఉన్నాయి.

**ఎన్ఎంఆర్ పనుల్లో గోల్‌మాల్**

అగనంపూడి వర్క్ ఇన్‌స్పెక్టర్ మరో అడుగు ముందుకేసి ఎన్ఎంఆర్ పనుల్లో గోల్‌మాల్‌కు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇతడు ఏఈ, డీఈఈలను మచ్చిక చేసుకొని ఆ జోన్‌లో ఉన్న సిబ్బందిని తన కంట్రోల్‌కి తీసుకున్నారన్న టాక్ ఉంది. ఉన్నతాధికారి స్థాయిలో సిబ్బందిపై జులూం ప్రదర్శిస్తున్నారని సిబ్బంది సైతం విసిగిపోతున్నారు. ఇదిలా ఉంటే ఈ జోన్‌లో అత్యవసర పనుల కోసం ఎన్ఎంఆర్‌లను తీసుకుని చేయిస్తున్నారు. 10 మంది కార్మికులను పెట్టి 20 మంది పనిచేసినట్లు రికార్డుల్లో రాసి ఆ డబ్బులను వెనకేసుకుంటున్నారన్న చర్చ జరుగుతోంది. అలాగే అగనంపూడి ఫిల్టర్ ప్లాంట్ నిర్వహణకు రూ.లక్షలు ఖర్చు చూపించి వాటిని తన ఖాతాలోకి జమ చేసుకుంటున్నాడని సిబ్బందే ఆరోపిస్తున్నారు. అదే విధంగా ఆ ప్రాంతంలో ఒక భారీ షాపింగ్ మాల్‌కు అనధికారికంగా కమర్షియల్ వాటర్ లైన్ ఇచ్చేసి రూ.15 లక్షలు వసూలు చేసినట్లు వార్తలు గుప్పుమంటున్నాయి. ఇందులో సగం ముడుపులు ఉన్నతాధికారులకు సైతం చేరడంతో వారు పట్టించుకోలేదని తెలుస్తోంది.

**బోర్లలన్నీ ఆయన చేతుల్లోనే**

విశాఖలో ఎక్కడ బోర్ల మరమ్మతులు జరగాల్సి ఉన్నా మల్కాపురం వర్క్ ఇన్‌స్పెక్టర్ కుటుంబ సభ్యులే చేస్తున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ముందు తన పరిధిలో ఉన్న బోర్ల మరమ్మతు పనులకు ఏకంగా సొంతంగ బోర్‌వెల్ మెషిన్లను కొనుగోలు చేశాడు. తన సోదరుడి పేరు మీద కాంట్రాక్టర్ రిజిస్ట్రేషన్ చేయించాడు. ఎక్కడ బోర్ రిపేర్ చేయాలన్నా తన సోదరుడి కాంట్రాక్టు సంస్థ మాత్రమే చేస్తుంది. వేసవి సమయంలో బాగున్న బోర్లు సైతం పాడైనట్లు చెప్పి రిపేర్లు చేసినట్లు బిల్లులు డ్రా చేసుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కేవలం ఆ జోన్‌లో మాత్రమే కాకుండా జిల్లాలో ఎక్కడ బోర్‌వెల్స్ మరమ్మతులు చేయాలన్నా సదరు సంస్థకే ఆ పనులు దక్కుతాయని సిబ్బంది చెబుతున్నారు.

**ప్రజాప్రతినిధులను బుట్టలో వేసుకొని..**

గాజువాక వర్క్ ఇన్‌స్పెక్టర్ స్థానిక ప్రజాప్రతినిధులను బుట్టలో వేసుకొని దందా సాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ కార్పొరేటర్ల అండదండలతో వాటర్ వర్క్సలో బినామీ కాంట్రాక్టర్‌ను పెట్టుకొని సొంతంగా పనలు చేసూ బిల్లులు తీసుకుంటున్నట్లు సమాచారం. ఆయా పనులకు సంబంధించి సదరు వర్క్ ఇన్‌స్పెక్టర్ స్థానిక ప్రజాప్రతినిధులకు మామూళ్లు పంపించేస్తుండడంతో వారు కూడా నోరుమెదపడం లేదన్నది బహిరంగ రహస్యమే. ఇలా భీమిలి నుంచి అనకాపల్లి వరకు పలువరు వర్క్ ఇన్‌స్పెక్టర్ల హవా కొనసాగుతున్నప్పటికీ ఉన్నతాధికారులు వీరిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. కనీసం వీరికి జోన్ల మార్పిడి కూడా చేయకపోవడం విశేషం.




## దేవాలయాల పరిధిలో ఉన్న ఎండోమెంట్ షాపుల అద్దె వేలం ఖరారు



**రావికమతం, మే 29, మేజర్‌న్యూస్:** మండలంలో కొత్తకోట లో ఎండోమెంట్ శాఖ పరిధిలో ఉన్న కేశవ స్వామి రాజరాజ లింగేశ్వర స్వామి ఆలయాల కు చెందిన దుకాణాల అద్దె బహిరంగ వేలం గురువారం ప్రశాంతంగా ముగిసింది. కేశవ స్వామి ఆలయానికి చెందిన షాప్ -2 కు సంబంధించి నిర్వహించిన వేలంపాటలో జి అప్పారావు నెలకు 13 వందల రూపాయలుకు ఖరారైంది. అలాగే రాజరాజ లింగేశ్వర ఆలయానికి చెందిన దుకాణం -1 సిహెచ్ ఈశ్వరరావు నెలకు 1550 రూపాయలు రెండవ షాపు బి జయలక్ష్మి నెలకు 1550 రూపాయలు అద్దె చెల్లించుటకు బహిరంగ వేలం ద్వారా అంగీకరించారు. మూడేళ్ల కాలపరమితి కి నిర్వహించిన ఈ వేలం పాట ఎలమంచిలి ఎండోమెంట్ అధికారి ఉమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. బహిరంగ వేలం పాటలో దుకాణాలు అద్దె గత ఏడాది కన్నా 20శాతం అధికంగా ఉన్నందున వీరికే అద్దె ప్రాతిపదికన దుకాణాలు ఇవ్వాలని ఉన్నతాధికారులకు ఆమోదానికి పంపేమని కొత్తకోట గ్రూప్ దేవాలయాల ఈవో ఆశ కిరణ్మయి తెలిపారు.

## నేడు కుంజుర్తి లో పౌర హక్కుల దినోత్సవం

**- తాసిల్దార్ వెంకటరమణ**



**రావికమతం, మే 29, మేజర్‌న్యూస్:** మండలంలో చీమలపాడు పంచాయతీ కుంజుర్తి గ్రామంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించనున్నామని తాసిల్దార్ బి.వెంకటరమణ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతినెల 30వ తేదీన నిర్వహించాల్సిన పౌర హక్కుల దినోత్సవం మంగళవారం కుంజుర్తి లో నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయన్నారు. మండల స్థాయి అధికారులందరూ ఈ సమావేశానికి విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

## పేదలకు దుప్పట్లు, చీరలు, బియ్యం పంపిణీ



కశింకోట, మే 29, మేజర్‌న్యూస్: మారుతి ఉపాసకులు రేజేటి రామాచార్యులు. (రాంబాబు) జన్మదిన సందర్భంగా గురువారం 300 మంది కి చీరలు దుప్పట్లు బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాంబాబు తనయులు రేజేటి కన్నబాబు, రేజేటి చక్రవర్తి, రేజేటి మారుతి కుటుంబ సభ్యులు, డాక్టర్ వుజ్జి మల్లేశ్వరరావు, రెడ్డి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ సమావేశంలో రెచ్చిపోయి బూతులు తిట్టుకున్న కౌన్సిలర్లు

**- అదుపుతప్పి కొట్టుకున్న టిడిపి వైసిపి కౌన్సిలర్లు**

**అడ్డుకున్న పోలీసులు, అధికారులు**





**నర్సీపట్నం, మే 29, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం పురపాలక సంఘం లో గురువారం జరిగిన మున్సిపల్ సాధారణ. అత్యవసర సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి అధ్యక్షతన జరిగింది . ఈ సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, టిడిపి కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు మధ్య అభివృద్ధిపై జరిగిన చర్చలో భాగంగా గతానికి భిన్నంగా నాయకులు అనే సంగతే మరిచిపోయి అదుపుతప్పి తిట్ల పురాణం అందుకున్నారు. దీంతో అదుపుతప్పిన కౌన్సిలర్లు . కొట్టుకోవడం జరిగింది పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు వర్గాల మధ్య ఘర్షణ నివారించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీకి చెందిన కౌన్సిలర్లు తమ వారికి మద్దతుగా సమావేశంలో లేచి నిలబడ్డారు. ఇద్దరి మధ్య కొట్లాడుకునే పరిస్థితి కనిపించడంతో ఇరు పార్టీలకు చెందిన కౌన్సిలర్లు వారిని వారించే ప్రయత్నం చేశారు. దీంతో సమావేశం లో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది . ఎజెండా లో ఉన్న సుజల స్రవంతి మంచినీటి సరఫరాకి సంబంధించి చర్చ జరుగుతున్న సమయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, మాట్లాడుతూ ఇప్పటివరకు పట్టణంలో తొమ్మిది మంది సుజల స్రవంతి ద్వారా జీవనం సాగిస్తున్నారని అర్ధాంతరంగా ఇప్పుడు వారిని అన్యాయంగా తొలగించి వారి పొట్ట కొడుతున్నారని వారికి కనీసం ఇంటిమేషన్ ఇవ్వకుండా అగ్రిమెంటు లేదనే నెపంతో తొలగించడం అన్యాయమని వైస్ చైర్మన్ రామకృష్ణ అన్నారు. దీనికి బదులుగా 24వ వార్డ్ టీడీపీ కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు మాట్లాడుతూ గత నాలుగేళ్లలో మీరు చేసిన అభివృద్ధి పనులపై రికార్డు చూపండి. మేము చేసిన అభివృద్ధిని రికార్డులతో చూపిస్తాం. అంటూ వైసీపీ సభ్యులను సవాల్ చేశారు. ఆయన మాట్లాడుతున్న సమయంలో వైస్ చైర్మన్ రామకృష్ణతో వాగ్వాదం జరిగింది కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు లమధ్య మాట మాట పెరిగింది. మాటలు అదుపు తప్పి బూతులు రావడంతో ఇరువర్గాలు పరస్పరం బూతులతో రెచ్చి పోయారు. చేతిలో ఉన్న మైక్ లతో దాడులకు దిగారు. ఈ దశలో బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు సమావేశం మధ్యలోకి వచ్చి ఘర్షణలను నివారించారు. అనంతరం ఎజెండా అంశాలకు సంబంధించి చర్చ కొనసాగింది. స్పీకర్ అయ్యన్న పాత్రుడు నర్సీపట్నం మున్సిపాలిటీ అభివృద్ధికి తీసుకు వస్తున్న నిధులకు సంబంధించి చర్చ జరిగింది. తెలుగుదేశం పార్టీకి చెందిన 26 వార్డు కౌన్సిలర్, అయ్యన్న సతీమణి పద్మావతి మాట్లాడుతూ గతానికి భిన్నంగా ప్రతి వార్డులోనూ అభివృద్ధి జరగాలనే ఉద్దేశంతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు పురపాలక సంఘంలో ఒక సంవత్సరంలోనే 21 కోట్లు మంజూరు చేసి డ్రైనేజీలు కాలువలు రోడ్లు స్మశానాలు లైటింగ్. ఇతర అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా చేస్తున్నారని ఆమె అన్నారు. దానికి వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ బదులిస్తూ విఎంఆర్డి ఇతర గ్రాంట్లు ద్వారా కేవలం ఐదు కోట్ల రూపాయలు మాత్రమే తీసుకొచ్చారని 21 కోట్లు రూపాయలు తీసుకురాలేదని రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలకు జనరల్ ఫండ్ వచ్చి నట్లు గానే నర్సీపట్నం మున్సిపాలిటీకి నిధులు వచ్చాయి తప్ప మీరు ప్రత్యేకంగా తీసుకువచ్చింది లేదంటూ బదులిచ్చారు. గతంలో మీరు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు అభివృద్ధి చేయలేదో చెప్పాలని ప్రశ్నించారు. కమిషనర్ సురేంద్ర ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని అధికారి పార్టీ ఏం చెబితే అది చేసేస్తున్నారు తప్ప ఆలోచించడం లేదని అన్నారు. కౌన్సిలర్ డబ్బీర్ శ్రీకాంత్ మాట్లాడుతూ అన్ని వార్డులకు నిధులు మంజూరు చేస్తున్నామని బదులిచ్చారు, గత ప్రభుత్వంలో ఇల్లు లేని వారికి కేవలం ఒక సెంటు మాత్రమే ఇచ్చారని కూటమీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండు సెంట్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని. టిక్కో ఇల్లు కూడా త్వరలో అందరికీ అందజేస్తారని అన్నారు. కౌన్సిలర్ మాకిరెడ్డి బుల్లి దొర మట్లాడుతూ అడిగినదానికి సమాధానం చెప్పాలి గాని నాయకులుగా ఉంటూ కొట్లాటకు దిగడం బాహ్యం గా లేదని అన్నారు, వాడి వేడి చర్చిలో జనసేన పార్టీకి చెందిన అద్దేపల్లి సౌజన్య, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి మున్సిపల్ వైస్ చైర్మన్ తమరాన అప్పలనాయుడు, మాకిరెడ్డి బుల్లిదొర చర్చలో పాల్గొన్నారు. సమావేశంలో కొట్లాటకు దిగిన పరిస్థితిని చూసిన అధికారులు భయాందోళనకు గురయ్యారు.

## యోగ వలన క్రీడా కారులకు ఏకాగ్రత, చురుకుతనం

**: జిల్లా క్రీడాల శాఖ అధికారి ఎల్.వి. రమణ**



**అనకాపల్లి ప్రతినిధి, మే 29, మేజర్‌న్యూస్:** యోగాంధ్ర 2025 లో భాగంగా గురువారం ఉదయం జిల్లలో అచ్యుతాపురం, ఎలమంచిలి, ఎస్ రాయవరం, నక్కపల్లి, పాయకరావుపేట, చోడవరం, సబ్బవరం, అనకాపల్లి మరియు పరవాడ మండలాల్లో ని వేసవి క్రీడా శిబిరలలో, అంతర్జాతీయ యోగ దినోత్సవం లో భాగంగా ప్రతిరోజు ఉదయం సాయంత్రం 15 నిముషాలు పాటు జిల్లా క్రీడాల శాఖ ఆధ్వర్యంలో 50 వేసవి క్రీడా శిబిరలలో యోగ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. యోగ చేయటం వలన క్రీడా కారులకు ప్రశాంతత, ఏకాగ్రత, చురుకుతనం మంచి ఆలోచనలు కలుగుతాయి. ఈ కార్యక్రమం లో జిల్లా క్రీడాల శాఖ అధికారి ఎల్ వి రమణ, తైక్వాండో కోచ్ రమేష్ సంయుక్తంగా చిన్నారులకు మరియు వారి తల్లిదండ్రులకు యోగాసనాలు, ప్రాణాయామాలలో శిక్షణ ఇచ్చారు.

## కాలానికి అనుగుణంగా పంటలు వేయాలి

**కశింకోట, మే 29, మేజర్‌న్యూస్:** బీసీపీ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా వ్యవసాయ శాఖ వారి సహకారంతో గురువారం కశింకోట మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.గ్రామంలోని రైతులకు ఖరీఫ్ కాలానికి, వ్యవసాయ సంబంధిత సలహాలు,సూచనలు శాస్త్రవేత్తల ద్వారా అందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి. మోహన్ రావు రైతులకు వివిధ పంట వ్యవసాయ పద్ధతుల గురించి వ్యవసాయ యాంత్రికరణ గురించి వివరించారు. అలాగే జిల్లా ఉద్యాన శాఖ అధికారి జి. ప్రభాకర్ రావు ఖరీఫ్ కాలానికి గాను వివిధ ఉద్యాన పంటలు, కూరగాయలు సాగు గురించి వివిధ విషయాలు చర్చించారు .అలాగే ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ ఉమామహేశ్వరరావు,డాక్టర్ గౌరీ చెరుకు గురించి,బెల్లం విలువ ఆధార ఉత్పత్తుల గురించి మాట్లాడారు. అలాగే డిఆర్సి అధికారులు సిహెచ్.సుబ్రహ్మణ్యం పీ.శ్రీధర్ గారు రైతులతో వివిధ వ్యవసాయ సమస్యల గురించి మాట్లాడి సలహాలు అందించారు మండల వ్యవసాయ శాఖ అధికారిని స్వప్న రైతులకు వివిధ రకాల కేంద్ర మరియు రాష్ట్ర వ్యవసాయ సంబంధిత పథకాలు గురించి వివరించారు. రైతులు వీటి ద్వారా లబ్ధి పొందాలని కోరారు. అలాగే పచ్చి రొట్టె ఎరువులు రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. బిసిటీ కే వి కే భూసార శాస్త్రవేత్త మట్టి యొక్క ప్రాముఖ్యత గురించి పచ్చి రొట్టె ఎరువుల గురించి రైతులకు వివరించారు. అలాగే పశు వైద్య శాస్త్రవేత్త డాక్టర్ రాజ్ని పాడి పశువుల గురించి పశుగ్రాస సాగు గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి కశింకోట, వెదురుపర్తి ,తేగాడ గ్రామాల్లోని రైతులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్



**నెల్లిమర్ల, మే 29, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల ఈవిఎం గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురువారం తనిఖీ చేశారు. గోదాములకు వేసిన సీళ్లను, తాళాలను పరిశీలించారు. సెక్యూరిటీపై సమీక్షించారు. అప్రమత్తంగా ఉండాలని అధికారులను, పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఇన్‌ఛార్జ్ ఆర్‌డిఓ టి.సవరమ్మ, ఇన్‌ఛార్జి తాహసీల్దార్ రవిశంకర్, కలెక్టరేట్ ఇన్‌చార్జి సూపరింటిండెంట్ శేఖర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## యోగాతో శారీరక మానసిక ప్రగతి



**బాడంగి, మే 29, మేజర్ న్యూస్:** యోగా శారీరక మానసిక ప్రగతికి దోహదపడుతుందని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు గురువారం యోగాసనాలు మూడవ రోజు ఎంపీడీవో కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో కొనసాగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసనాల పూర్తి శ్రేణి శరీరంలోని మాంసపేశులను వ్యాయామంతో పాటు లవలవలగా మడమతెంపుగా చేస్తుంది. ఇవి వెన్నెముకకు సంబంధించిన అనేక సమస్యలకు ఉపశమనం కలిగిస్తాయి అని ఆయన అన్నారు. యోగా అనే పరోపకార దృష్టి కలిగిన శాస్త్రుచాలకం అనేది సుమారు మూడు వేల ఏళ్ల చరిత్ర కలిగివుండగా, భారతదేశమే దీని ప్రాణస్వభావ కేంద్రంగా భావించబడిందని సూత్రగ్రంథాలైన "పతంజలి యోగా సూత్రాలు"లో పేర్కొన్న అష్టాంగ యోగా ౦ యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహారం, ధారణ, ధ్యానం, సమాధి ౦ అన్నివల్ల యోగా సాధన వికసించిందని ఆయన తెలిపారుప్రాణాయామం వలన శ్వాస నియంత్రకు ఉపయోగపడుతుంది అని ఆయన తెలిపారు నిరంతర ధ్యానం సాధన మానసిక ఆత్రస్‌ను శాంతింపజేసి, జాగృతి, శ్రద్ధను పెంపొందిస్తుంది, యోగా పాటించే వారిలో హాల్‌టెషన్ తగ్గడం, హార్ట్ రేటు వేరియబిలిటీలో మెరుగుదల కనిపించింది అని అన్నారు జీర్ణక్రియ మేలు సాధనలో పేగు మైక్రోబయోమా అనుకూల పరిణామాలు చోటుచేసుకోవడం విశ్లేషణలు సూచిస్తున్నాయి అని చెప్పారు మెదడు పనితీరు మెరుగుపడుతుందని ఆయన అన్నారు

## జూన్ 3లోగా ప్రవేశాలు పొందాలి

**నెల్లిమర్ల, మే 29, మేజర్ న్యూస్:** జిల్లావ్యాప్తంగా ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఐదో తరగతిలో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎంట్రన్స్ పరీక్షా ఫలితాలు విడుదల చేసినట్లు జిల్లా కన్వీనర్ డాక్టర్ కేబీబీ రావు తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులకు ఇప్పటికే సమాచారం అందించామన్నారు. అలాగే ఇంటర్మీడియట్ లో ప్రవేశాలకు నిర్వహించిన ఆర్జేసీ సెట్ ఫలితాలు కూడా విడుదల చేశామన్నారు. అడ్మిషన్ల కోసం సమాచారం అందుకున్న విద్యార్థులు జూన్ 3వ తేదీలోగా ప్రవేశాలు పొందాలని సూచించారు. వివరాలకు దరఖాస్తు చేసుకున్న పాఠశాలల్లోని కార్యాలయాలను సంప్రదించాలని కన్వీనర్ చెప్పారు.



## పేకాటాడుతున్న ముగ్గురు అరెస్టు



**నెల్లిమర్ల, మే 29, మేజర్ న్యూస్:** మండలంలో గొర్లిపేటలో పేకాట శిబిరం శిబిరం నెల్లిమర్ల పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడంతో పాటు, వారి వద్ద నుంచి రూ.15వేలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ బి గణేష్ చెప్పారు. మండలంలో పేకాట, కోడిపందాలు ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయాలతోనే బాలల వికాసం



**విజయనగరం టౌన్, మే 29, మేజర్ న్యూస్:** గ్రంథాలయాలు బాలల వికాసానికి తోల్పడతాయని విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి లక్ష్మీ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ బాల్యం నుంచే పుస్తక పఠనం అలవాటు చేయాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయనగరం జిల్లా శాఖ అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి పంచాయతీ స్థాయిలోనూ విద్యార్థులకు అందుబాటులో గ్రంథాలయం ఉండాలని అన్నారు. పిల్లలను కూర్చోబెట్టి పైకి వినిపించేలా పుస్తక పఠనం చేయిస్తే భాషా ఉచ్చారణ, పఠన సామర్థ్యము, కమ్యూనికేషన్ స్కిల్స్ పెరుగుతాయని ఈ విషయంపై తల్లిదండ్రులు తప్పనిసరిగా శ్రద్ధ పెట్టాలని సూచించారు .కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన క్విజ్ పోటీలలో ఆసక్తిగా పాల్గొని భారతదేశ చరిత్రతో పాటు ,జిల్లాస్థాయి అంశాల పైన విద్యార్థులు ఎంతో హుషారుగా సమాధానాలు చెప్పారు . విజేతలకు పుస్తకాలను, పతకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మేకా అనంతలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు అనంతలక్ష్మి , ఏపీ గ్రంథాలయ సంఘం విజయనగరం జిల్లా శాఖ కార్యదర్శి సుభద్ర దేవి, మహిళా విభాగం అధ్యక్షురాలు పిన్నింటి కళావతి, సంఘం సలహాదారు కంచర్ల రాజేశ్వరరావు, అసిస్టెంట్ లైబ్రేరియన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.




## నరకప్రాయం.. పూసపాటిరేగ జాతీయ రహదారి



**పూసపాటిరేగ, మే 29, మేజర్ న్యూస్:** పూసపాటిరేగ జాతీయ రహదారి కూడలి వాహనదారుల రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతుంది జాతీయ రహదారి సర్వీస్ రహదారుల కాలువలు సరిగా లేకపోవడం, దీనితో దుకాణదారులు కూడా రహదారులు కూడా కొంతమేర ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేయడం వలన వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. గతంలో నిర్వహించిన జాతీయ రహదారి విస్తరణ పనుల్లో సాంకేతిక కారణాలను ఎరగా చూపి పాత రహదారినే విడిచి పెట్టారు తప్ప విస్తరణ పనులు కిలోమీటర్ మేర చేపట్టలేదు.

దీనితో రహదారి కూచించకపోవడంతో పాటు కొంతమంది దుకాణదారులు రోడ్డు ముందుకు చొచ్చుకు వచ్చి దుకాణాలను నిర్వహిస్తూ వస్తున్నారు. దీనితో రహదారి పైన నిలబడాలన్న, వాహనాలు రాకపోకలు సాగించాలన్న కష్టతరంగా మారుతుంది. జాతీయ రహదారి వంతెన కింద భాగంలో రహదారి శిథిలావస్థలో చేరడంతో పాటు పాత జాతీయ రహదారి కూడా గుంతలు పడడంతో హైవే అధికారులు స్పందించి కొంతమేర గుంతలను పూచినప్పటికీ విస్తరణ పనుల్లో పురోగతి లేదు. దీనితో జాతీయ రహదారి నుంచి ప్రభుత్వ కార్యాలయాలకు విద్యాసంస్థలకు వెళ్లాల్సిన వారు నానా అవస్థలు పడాల్సి వస్తోంది. అధికారులు ఇప్పటికైనా స్పందించి రహదారులపై ఉన్న దుకాణాల ఆక్రమాణాలను తొలగించి నిలిచిపోయిన విస్తరణ పనులను చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

## 69 డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో రూ.6.90 లక్షల జరిమానా: ఎస్పీ జిందల్



**విజయనగరం క్రైమ్, మే 29, మేజర్ న్యూస్:** మద్యం సేవించి వాహనాలు నడిపి, పట్టుబడిన వాహనదారులు ఒక్కొక్కరికి రూ.10వేలు జరిమానాను విజయనగరం అడిషనల్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం.ఎస్.హెచ్.ఆర్. తేజ చక్రవర్తి విధించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మే 29న తెలిపారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో విజయనగరం ట్రాఫిక్ సిఐ సూరి నాయుడు ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి, మద్యం సేవించి, వాహనాలు నడిపిన వారిపై 69 కేసులు నమోదు చేసి, విజయనగరం అడిషనల్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వారి వద్ద హాజరుపర్చగా, మెజిస్ట్రేట్ ఎం.ఎస్.హెచ్.ఆర్. తేజ చక్రవర్తి ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున మొత్తం 69 మందికి రూ.6.90 లక్షలను జరిమానగా విధించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే ప్రమాదాలకు గురవ్వడం లేదా ఇతర వాహనాలను ఢీ కొట్టి ప్రమాదాలకు కారకులవుతున్నారన్నారు. ఈ తరహా వాహనదారులను కట్టడి చేసేందుకు, ప్రమాదాలను నియంత్రించేందుకు ప్రతీ రోజూ నిర్వహిస్తున్న విజిబుల్ పోలీసింగులో భాగంగా ప్రత్యేకంగా డ్రంకన్ డ్రైవ్ చేపట్టి, డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపడుతూ, మద్యం సేవించి, వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

## అర్హులైన కౌలుదారులందరికీ గుర్తింపు కార్డులు

**నెల్లిమర్ల, మే 28, మేజర్ న్యూస్:** అర్హులైన కౌలుదారులందరికీ గుర్తింపు కార్డులు అందజేస్తామని వ్యవసాయశాఖ ఎడి కోటేశ్వరరావు చెప్పారు. నెల్లిమర్ల మండలంలోని సీతారామునిపేట రైతు సేవా కేంద్రంలో గురువారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గత ఖరీఫ్ సీజన్ లో 318 మంది కౌలు రైతులను గుర్తించినట్లు చెప్పారు. ఈ ఏడాది 340 మందికి గుర్తింపుకార్డులు జారీ చేస్తామని చెప్పారు. కౌలు కార్డు కోసం రైతు ఫోటో, ఆధార్, భూయజమాని ఒన్ బి తీసుకుని వ్యవసాయ సహాయకులు,



విఆర్ ఓను సంప్రదించాలని సూచించారు. సమావేశంలో ఏఓ పూర్ణిమ, సిబ్బంది పాల్గొన్నారు.




## నైరుతి రుతుపవనాల పై సన్నద్ధత

### - కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్




**శ్రీకాకుళం, మే 29, మేజర్‌న్యూస్:** జిల్లాలో నైరుతి రుతుపవనాలు వారం ముందుగానే ప్రవేశించిన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధ్యక్షతన జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలసి జరిగిన సన్నద్ధత సమీక్ష సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులు కలెక్టర్ కార్యాలయం సమావేశం మందిరంలో పాల్గొన్నారు. గత సంవత్సరం ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, ఈసారి మరింత సమగ్రంగా, పటిష్టంగా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. విపత్తుల నిర్వహణ సంస్థ జారీ చేసిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపి) ప్రకారం కార్యాచరణను రూపొందించుకొని అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లా, డివిజన్, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి, వాటి ఫోన్ నంబర్లను ప్రజలకు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు చెరువుల గట్లను ఉమ్మడిగా తనిఖీ చేసి, వాటి స్థితిగతులపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో వ్యవసాయ శాఖ విత్తనాలు, ఎరువుల పంపిణీపై కార్యాచరణ రూపొందించాలని, నిబంధనలకు విరుద్ధంగా విత్తనాలు, ఎరువులు నిల్వ చేసిన దుకాణాలపై లైసెన్సులు రద్దు చేయాలని హెచ్చరించారు. రైతు సేవా కేంద్రాల ద్వారా విత్తనాలు ఎరువులు పంపిణీకి ఏర్పాట్లు ముమ్మరం చేయాలని తెలియజేశారు. నదీ పరివాహక గ్రామాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, కాజ్‌వేలు రోడ్లపైకి వరద నీరు వచ్చే ప్రాంతాల్లో వాహనాలకు ఆ సమయంలో అనుమతి ఇవ్వకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇరిగేషన్, విద్యుత్ (ఏపీ ఈపీడీసీఎల్), రెవెన్యూ, వ్యవసాయ, హార్టికల్చర్ శాఖలు తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రత్యేకంగా చెప్పారు. గత ఏడాది హిరమండలం-కొత్తూరు మధ్య రోడ్డు పైకి వరద నీరు వచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ, అటువంటి ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశం ద్వారా జిల్లా యంత్రాంగం రుతుపవనాలకు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని, జిల్లా ప్రజల రక్షణే తమ ముఖ్య బాధ్యతగా భావిస్తూ తగిన చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ పుండ్కర్ వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వరరావు, డిపిఓ భారతీ సౌజన్య, జెడ్పీ సీఈవో శ్రీధర్ రాజా, విపత్తుల నిర్వహణ శాఖ అధికారి రాము, ఆర్డీవో సాయి ప్రత్యూష, డిఎం అండ్ హెచ్ ఓ అనిత, ఇరిగేషన్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ సుధాకర్ , మత్స్య శాఖ ఉపసంచాలకులు సత్యనారాయణ పలు శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## మహానాడు సభలో ముఖ్యమంత్రిని కలిసిన పిన్నింటి



**రణస్థలం, మే 29, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లో అన్న ఎన్టీరామారావు జయంతి పురస్కారాలు కడప మహానాడు పురస్కారా లు ఎన్నడు లేనివిధంగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న ఈ పండగలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షుడు అయినా మాన్య శ్రీ చంద్రబాబునాయుడు ని కలిసి న ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానుజీలినాయుడు మరియు విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు గారితో అనేక కార్యక్రమంలో మహానీయుడు కోసం చేయడం మహా అదృష్టంగా భావిస్తున్న అదేవిధంగా 800 కిలోమీటర్లు వచ్చిన శ్రీకాకుళం జిల్లా సర్పంచులు ఎంపిటిసిలు కార్యకర్తలు టిడిపి కుటుంబ సభ్యులకు పాల్గొనడం జరిగింది.

# అట్టహాసంగా అనుబంధ విభాగాల ప్రమాణ స్వీకార మహోత్సవం

- కార్యకర్తలకు అండగా ఉంటాం: ధర్మాన కృష్ణ చైతన్య.

- జగన్ అనుమతిస్తే ఎమ్మెల్యే అభ్యర్థిగా కృష్ణ చైతన్య:

ధర్మాన కృష్ణ దాస్- రాష్ట్రంలో నిజాం పాలన

కొనసాగుతుంది : మాజీ మంత్రి సిదిరి అప్పలరాజు

- ఇసుక దోపిడీ, మద్యం ప్రవాహంతో చంద్రబాబు

సంపద సృష్టి : మాజీ స్పీకర్ తమ్మినేని..



**నరసన్నపేట, మే 29, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని ఒక ప్రైవేటు కన్వెన్షన్ హాల్ లో యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ఆధ్వర్యం లో నరసన్నపేట నియోజకవర్గ అనుబంధ విభాగం, మండల అనుబంధ విభాగం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువ నాయకులు డాక్టర్ ధర్మాన్న కృష్ణ చైతన్య మాట్లాడుతూ నరసన్నపేట నియోజకవర్గంలోని కార్యకర్తలుకు అండగా ఉంటామని, జగన్మోహన్ రెడ్డి పాలన కోసం కర్తవ్య దీక్షతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జగన్మోహన్ రెడ్డి నిబద్ధత కలిగిన పాలన వల్ల ఓటమి చెందిన రెండు నెలల నుండే గ్రామాల్లో కార్యకర్త తలెత్తుకు తిరిగే అవకాశం కలిగిందని, రాబోయే నాలుగేళ్లలో 2.0 ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రాబోతున్నారని, వైయస్సార్సీపి కార్యకర్తలకు నష్టం కలిగించే ఏ ఒక్కరిని విడిచి పెట్టమని, అధికారులకు తగిన బుద్ధి చెబుతామని, గత పాలనకు భిన్నంగా పాలన మారబోతుందని కార్యకర్తల వెంట ఉంటామని, ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అయ్యేంతవరకు కలిసికట్టుగా నరసన్నపేట నియోజకవర్గాన్ని అత్యధిక మెజారిటీతో సాధించుకుందామని కృష్ణ చైతన్య అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గతంలో ఇసుకతో ఇల్లు కడితే ప్రస్తుతం మద్యం సిండికేట్ తో ఇల్లు కడుతున్నారని, చిరు ఉద్యోగులపై తన ప్రతాపాన్ని చూపి, వైయస్సార్సీపీ కార్యకర్తలకు ఇబ్బందులు కలుగ చేస్తున్నారని, దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని చైతన్య అన్నారు. మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్ మాట్లాడుతూ గ్రామాల్లో వైయస్సార్సీపి పార్టీని బలోపేతం చేయాలని, సమర్థత కలిగిన ప్రజానాయకుడు జగన్మోహన్ రెడ్డి పాలనకు ప్రజలు ఎదురుచూస్తున్నారని, విశ్వసనీయత కలిగిన పాలనతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేసి మంచి నాయకుడిగా గుర్తింపు పొందారని, కూటమి నాయకుల అసత్య ఆరోపణలు, మోసపూరిత హామీలతో ప్రజలు అత్యాశతో మోసపోయారని, చంద్రబాబు మోసాలను గుర్తించిన ప్రజలు ప్రభుత్వంపై వ్యతిరేకతతో జగన్మోహన్ రెడ్డి పాలన ఎదురుచూస్తున్నారని అన్నారు. నాలుగవ తేదీ నిర్వహించే అధికారులకు మెమొరండం ఇచ్చే కార్యక్రమం జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో చైతన్య ప్రధాన పాత్ర పోషిస్తాడని, కార్యకర్తలు నాయకులు అండగా ఉండాలని, పార్టీ అధినేత జగన్ అనుమతిస్తే తన రాజకీయ వారసుడిగా వచ్చే ఎన్నికలలో కృష్ణ చైతన్య నరసన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తారని కార్యకర్తలు నాయకులు కేరింతల మధ్య కృష్ణ దాస్ ప్రకటించారు. తమ్మినేని సీతారాం మాట్లాడుతూ వ్యవస్థ లోని లోపాలతో కార్యకర్తలు పోరాడాలని, చంద్రబాబు సంపద సృష్టి ఇసుకను దోచుకోవడం మద్యాన్ని ప్రవహింప చేయడం మాత్రమేనని దోచుకోవడం దాచుకోవడంతో చంద్రబాబు పాలన ముగిసిపోతుందని అన్నారు. మాజీ మంత్రి శ్రీధర్ అప్పలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో అచ్చులు మానభంగాలు, చిన్న పిల్లలపై అఘాయిత్యాలు విపరీతంగా పెరిగిపోయాయని, పాలనలో అవినీతి పెరిగిందని, మరో నిజాం పాలన చూస్తున్నామని అన్నారు. కొత్తగా రాష్ట్రంలో ఎమ్మెల్యేలు చికెన్ టాక్స్ విధిస్తున్నారని పేదల భోజనంపై కూడా ట్యాక్స్ వేసే ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఉపముఖ్యమంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, మాజీ స్పీకర్ పార్లమెంట్ సమన్వయకర్త తమ్మినేని సీతారాం , పార్లమెంట్ పరిశీలకులు ఎమ్మెల్సీ కుంబా రవిబాబు , మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ,జిల్లా పరిషత్ చైర్మన్ పీరియా విజయలక్ష్మి , టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్ , ఆమదాలవలస నియోజవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ ఎంపీపీలు ఆరంగి మురళీధర్,వాన గోపి, ముద్దాడ బైరా గినాయుడు జడ్పీటీసీలు , జిల్లా కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ అనుబంధ విభాగం అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, సర్పంచ్లు , ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ కి థాంక్యూ తెలిపిన కేంద్ర మంత్రి

**- 3653 కోట్ల తో బద్వేల్ - నెల్లూరు హైవేకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్**

- పాట్నా విమానాశ్రయ ప్రారంభోత్సవ సందర్భంలో మోదీకి జాతీయ రహదారి మంజూరు పై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ధన్యవాదాలు

- మహానాడులో ఆపరేషన్ సింధూర పై టీడీపీ తీసుకున్న రాజకీయ తీర్మానం పై ప్రధానికి సమాచారం అందజేత



**పాట్నా, మే 29, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మౌలిక వృద్ధికి కేంద్రం మరో కీలక నిర్ణయం తీసుకుంది. బద్వేల్ నుండి గురువిందపూడి వరకు 4 లేన్ల హైవే నిర్మాణానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మొత్తం ?3653 కోట్లతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టు, రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధికి తోడ్పాటు అందించేలా జాతీయ రహదారిని నిర్మించనున్నారు. కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు, బుధవారం పాట్నాలో ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమై ఈ ఆమోదానికి కృతజ్ఞతలు తెలిపారు. “ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పట్ల గౌరవ ప్రధానమంత్రికి ఉన్న నిబద్ధతను ఈ నిర్ణయం స్పష్టంగా చూపిస్తోంది. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు మన రాష్ట్రానికి చేర్చేందుకు కేంద్రం చేస్తున్న ప్రయత్నాలకు ఇది పెద్ద ఉదాహరణ” అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ హైవే కారిడార్ NH-67 (బద్వేల్) నుండి NH-16 (గురువిందపూడి) వరకు 108 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంటుంది. కృష్ణపట్నం పోర్ట్‌కు ప్రయాణ దూరాన్ని సగానికి తగ్గించే ఈ మార్గం, రాష్ట్రంలోని మూడు ప్రధాన పారిశ్రామిక కారిడార్లను కలుపుతుందని అధికారులు తెలిపారు. 43 లక్షల మానవ-దినాల ఉపాధిని ఈ ప్రాజెక్టు కలిగించనున్నట్లు అంచనా. మహానాడు తీర్మానంపై ప్రధానికి నివేదిక :మరో వైపు, మే 27న జరిగిన టిడిపి మహానాడు సమా వేశంలో తీసుకున్న ముఖ్యమైన రాజకీయ తీర్మానాన్ని కూడా మంత్రి రామ్మోహన్ ప్రధాన మంత్రికి తెలియజేశారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏకగ్రీవంగా ఆమోదించిన ఈ తీర్మానం ద్వారా టిడిపి ‘ఆపరేషన్ సింధూర్’కు పూర్తి మద్దతును ప్రకటించింది.“దేశాన్ని రక్షించే సైన్యం పట్ల మేము నిలబడతాం. ప్రధానమంత్రి మోదీ నాయకత్వాన్ని టిడిపి సంపూర్ణంగా మద్దతిస్తున్నది” అంటూ ఈ తీర్మానాన్ని మహానాడులో ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి, మంగళవారం పాట్నాలో ప్రధానికి అధికారికంగా తెలియజేశారు.

## పారిశుద్ధ్య కార్మికులకు సబ్బులు, కొబ్బరి నూనె అందజేసిన కార్పొరేటర్



**అగనంపూడి, గాజువాక, మే 29, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 85 వార్డ్ పెదమడక మల్టీ పర్పస్ హాలు  వద్ద గురువారం కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి వార్డు పారిశుద్ధ్య  కార్మికులకు ఒక్కొక్కరికి 12 సబ్బులు 4 లీటర్ల కొబ్బరినూనె అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విశాఖ నగరం పరిశుభ్రతలో పారిశుద్ధ్య కార్మికులు కీలక భూమి వహిస్తున్నారని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సమన్వయంతో జవీఎంసీలో 85  వార్డు ని మోడల్ వార్డ్‌గా అభివృద్ధి చేయడానికి తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కూర్మన్నపాలెం నుండి లంకెలపాలెం వరకు మెట్రో ట్రైన్ పొడిగించమని, బొర్రమాంబ గుడి వెనక ఉన్న చెరువు వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టేటట్టు, డొంకాడ నుండి అమ్మ అపార్ట్మెంట్ వరకు పెదమడక శివాలయం నుండి కొండయ్యవలస మరిడమ్మ ఆలయము వరకు ఉన్న రోడ్డు విస్తరణ ప్రతిపాదన చేశామని అన్నారు. 85 వార్డు టిడిపి కమిటీ అధ్యక్షులు కర్రి దశంద్ర మాట్లాడుతూ వార్డు పరిధిలో ఉన్న కాలవలు, రోడ్లు, విద్యుత్ దీపాలు వేయుటకు ఎమ్మెల్యే, కార్పొరేటర్ తగు ప్రతిపాదనలు చేశారని అన్నారు. 85వ వార్డు జనసేన పార్టీ నాయకులు మోటూరి వెంకటరమణ సభాధ్యక్షతన  జరిగిన కార్యక్రమంలో 85 వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ బి సీతా రామయ్య, ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ బిజెపి నాయకులు కూసు రి తాతారావు టిడిపి నాయకులు కరణం సత్యా రావు, గుర్రం నూకరాజు, డొక్కా రమేష్,ఎలమంచిలి రమణ,గుడ్డు గురు మూర్తి,అమర పిని కొండల రావు,  జాజుల ఈశ్వరరావు, జనసేన పార్టీ నాయకులు మజ్జి శ్రీను, విందు ల నారాయణరావు టిడిపి మహిళ నాయ కులు గీతా, అన్నపూర్ణ, సుధా, శిరీష, సత్యవతి, లోకేశ్వరి, లక్ష్మి, వి భవాని, సచివాలయం శానిటరీ సెక్రటరీలు, శానిటరీ సూపర్వైజర్లు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## 66వ వార్డులో వీధి దీపాల ఏర్పాటుపై పర్యటన

### వార్డు కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్



**గాజువాక, మే 29, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 66వ వార్డులో వీధి దీపాల ఏర్పాటు పై వార్డ్ కార్పొరేటర్  మహ్మద్ ఇమ్రాన్ అధికారులతో కలిసి గురువారం వార్డులో సుడిగాలి పర్యటన చేశారు. వార్డు పరిధిలో ఉన్న బీసీ రోడ్డు,సీతారాం నగర్,ఇందిరా కాలనీ,నవాబ్ నగర్,కైలాష్ నగర్ ,కణితిరోడ్డు,అజిమాబాద్ ప్రాంతంలో వీదిపాలు వెలగడం లేదని గతంలో వచ్చిన ఫిర్యాదు పై గురువారం అధికారులతో విస్తృత పర్యటన చేశారు.జీవీఎంసీ ఎలక్ట్రికల్,సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో పర్యటన చేసి వీధి దీపాల సమస్యకు పరిష్కారం చూపారు.పలుచోట్ల విద్యుత్ దీపాలు వెలగడం లేదని వీటి వల్ల చిల్లర దొంగతనాలు,ఆకతాయిలు ఆగడాలు ఎక్కువ  అవుతున్నాయని,వృద్ధులు,వికలాంగులు  పలు  ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఫిర్యాదు అందిందన్నారు. ఫిర్యాదు పై అధికారులతో సంప్రదించి గురువారం ఉదయం పలుచోట్ల విద్యుత్ దీపాలు మరమ్మత్తులు చేయడం జరిగిందని, మరికొన్ని చోట్ల నూతన విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నట్లు వార్డు కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ తెలిపారు.66వ వార్డులో విద్యుత్ దీపాల సమస్య అనేది లేకుండా చేస్తానని హామీ ఇవ్వడమే కాకుండా వార్డులో వీధి దీపాలు వెలగక ఏ ప్రాంతంలోనైనా ఇబ్బంది నెలకొంటే తక్షణమే తనకు సమాచారం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు పెదిరెడ్ల ఈశ్వరరావు,షఫీ భాయ్,కుప్పిలి సత్యనారాయణ,ఖాజా,ఎలక్ట్రికల్ సిబ్బంది,సచివాలయ సిబ్బంది తదితరులు కూడా ఉన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యోగ శిక్షణ కేంద్రం



**భీమునిపట్నం, మే 29, మేజర్‌న్యూస్:** స్థానిక ఎస్.వి.ఎల్.ఎన్. ఎస్.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఒకరోజు యోగ శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేఖ మాట్లాడుతూ యోగా శారీరక,మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుందని, యోగా  వలన శ్రద్ధ, ఏకాగ్రత పెరుగుతాయని విద్యార్థులకు సూచించారు. యోగా వలన మన జీవన శైలిలో ఎన్నో మార్పులు వస్తాయని యోగాను ఒక జీవన విధానంగా అందరూ అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. అధ్యాపకులు, బోధ నేతర సిబ్బంది, ఎన్. సి. సి. విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో

## గురువారం యోగేంద్ర కార్యక్రమం



**ఆనందపురం, మే 29, మేజర్‌న్యూస్:** ఆనందపురంమండల లో యోగ కార్యక్రమం నిర్వహించారు ప్రోటోకాల్ లో భాగంగా యోగా శిక్షణ, యోగ గురువు సోమ స్ఫూర్తి, నాగరాజు, యోగా యోగా ట్రైనర్ల ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం ఉద్యోగులు, పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగా యొక్క విశిష్టత యోగా వలన ఉపయోగాలు గురించి తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ పద్మావతి, ఎంపీడీవో వి జానకి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తగిలి రెండు ఆవులు మృతి



**పద్మనాభం, మే 29,మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం తునివలస పంచాయతీ నరసాపురం గ్రామంలో ఓ రైతు పొలంలో పంప్ సెట్ కు విద్యుత్ సరఫరా చేసిన వైర్ ఒకటి తెగిపోయి పడిపోవడంతో అటువైపు మేతకు వచ్చిన రెండు ఆవులు విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మరణించాయి. ఆవులు యజమానులు నిరుపేద కుటుంబం వారు అవడం, కుటుంబ పోషణకు ఉపయోగపడే పాడియావులు ఆకస్మికంగా మృతి చెందడంతో యజమానులు లబోదిబోమంటూ విలపిస్తున్నారు. అదే గ్రామానికి చెందిన పెద్ద పోతయ్య, బుడ్డి వలస గ్రామానికి చెందిన బంగారు లక్ష్మీ అనే రైతులకి  సంబంధించిన ఆవులు మరణించడంతో ఇప్పటివరకు వాటివల్ల వస్తున్నా ఆదాయం కోల్పోవడంతో వారు రోధిస్తున్నారు. విషయం తెలిసిన వెటర్నరీ డాక్టర్ లక్ష్మణరావు సంఘటన స్థలానికి చేరుకొని ఆవులకు ఇన్సూరెన్స్ లేని కారణంగా వాటి చెవులకు ట్యాగు లేదని వీటికి నష్టపరిహారం ఇవ్వలేమని తెలియజేశారు. ఇది ఇలా ఉండగా విద్యుత్ శాఖ వారు మోటారు పంపుసెటుకు విద్యుత్ సరఫరా  అంతరాయంపై రైతు ఏ రోజు కూడా మా వద్దకు వచ్చి ఫిర్యాదు చేయలేద కనుక ఇప్పటివరకు విద్యుత్ సరఫరా సవ్యంగా ఉందని అనుకున్నామని,విద్యుత్ సరఫరా వైరు తెగిపోవడం విషయం తెలియక దానిని మరమత్తులు చేయలేదని తెలియజేశారు.

## తునివలస గ్రామాన్ని పట్టించుకోని అధికారులు

### గ్రామంలో పేరుకుపోయిన చెత్త



**పద్మనాభం, మే 29, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం తునివలస పంచాయతీలో పారిశుధ్య లోపం వల్ల గ్రామంలో మురుకు చెత్త ఎక్కడికక్కడ పేరుకుపోయి విషజ్వరాలు లాంటివి  వ్యాపిస్తున్నాయని తునివలస మాజీ సర్పంచ్ టిడిపి జిల్లా కార్యదర్శి ఆర్ ఏ ఎన్ మూర్తి పత్రికా ముఖంగా తెలియజేశారు. గురువారం సాయంత్రం గ్రామంలో పర్యటించి పలు సమస్యలు ప్రజల నుంచి తెలుసుకున్నారు. మొదటిగా ఆయన యాతపేటలో శిథిలా వ్యవస్థలో ఉన్న మంచినీరు ట్యాంక్ ను పరిశీలించి మంచినీరు ట్యాంక్ చుట్టూ పేరుకుపోయిన చెత్తా చెదారం చూసి దీన్ని గురించి గ్రామ ప్రెసిడెంట్ పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.ఆయన అక్కడి నుంచే అధికారులకు ఫోన్ ద్వారా సమస్య గురించి తెలియజేశారు.ప్రెసిడెంట్ నివసిస్తున్న ఊర్లోనే ఇలా ఉండడం చాలా సిగ్గు చేటు అన్నారు. అలాగే అధ్వానంలో ఉన్న పాయలపేట సిసి రోడ్డు ను పరిశీలించారు.గ్రామ ప్రజలు ఆయనకు మంచినీరు సమస్య గురించి ,చెత్తాచెదారం పేరుకు పోయి శుభ్రం చేయట్లేదని తమ గోడు వినిపించుకున్నారు.ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ఇన్ని సమస్యలతో బాధపడుతున్న ప్రెసిడెంట్ పట్టించుకోకపోవడం చాలా బాధాకరం అని అన్నారు.ఇదే గ్రామంలో ప్రెసిడెంట్ కూడా నివసిస్తూ ప్రజల సమస్యలు కనిపించకపోవడం ఏంటని ప్రశ్నించారు. గ్రామంలో ఇలాంటి అధ్వాన పరిస్థితులు కనిపిస్తున్నప్పటికీ కనీసం అధికారులు కూడా స్పందించడం లేదని ఆయన వాపోయారు.ఈ కార్యక్రమంలో నర్సాపురం గ్రామ టిడిపి అధ్యక్షులు చెరకాన ఆదినారాయణ,ఉప అధ్యక్షులు కోరాడ శ్రీనివాసరావు,గ్రామ టిడిపి బూత్ కన్వినర్ తట్టకోటి శ్రీనివాసరావు,గ్రామ జనసేన నాయకులు,గ్రామ టిడిపి నాయకులు మరియు స్థానిక ప్రజానికం పాల్గొన్నారు.

## 13 వ వార్డులో ఎమ్మెల్యే పేరుతో ఆక్రమణలు

### – తొలగిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు



**ఆరిలోవ, మే 29, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు  దీన దీయాలపురం  సమీపంలో బి ఆర్ టి ఎస్ రోడ్డు  ఫుట్ పాత్ వద్ద అవార్డు  తెలుగు తమ్ముడు  అక్రమంగా  ఏర్పాటుచేసిన  కంటైనర్ ను జోన్- టూ టౌన్ ప్లానింగ్ అధికారులు, టిపిఓ బాలరాజు, సచివాలయం కార్యదర్శి ఉదయ్  గురువారం జెసిబి సాయంతో అక్కడి నుంచి తొలగించారు.  తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన నుంచి 13వ వార్డులో  విపరీతమైన ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు  గురవుతున్నాయి. రోడ్డును కూడా వదలకుండా రోడ్డు చుట్టుపక్కల  తెలుగు తమ్ముళ్లు స్థలాలను కబ్జాలు చేస్తూ  బడ్డీలను పెట్టి ఎవరైనా అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నట్లు సమాచారం. ఇదేవిధంగా ఎస్ ఎస్ ఎన్ నగర్ లో 100 గజాల ప్రభుత్వ స్థలాన్ని 26 లక్షల పైగా గ్రామ సంఘం పెద్దల అండదండలతో  ఎమ్మెల్యే పేరు చెప్పుకుంటూ రెండు  రేకుల షెడ్డు నిర్మాణాలు కు తెలుగు తమ్ముళ్లు లక్షల్లో వాటాలు వేసుకుని నిర్మాణాలు చేపట్టినట్లు  సమాచారం. ఈ విషయం తెలుసుకున్న టౌన్ ప్లానింగ్ అధికారి టి పి ఓ  బాలరాజు అక్కడకు వెళ్లి  పనులను ఆపి వేయించారు. వీటిని రెండు రోజుల్లో తొలగిస్తామని  పనులు గాని చేపడితే కఠిన చర్యలు తప్పవని  హెచ్చరించారు. టి పి ఓ బాలరాజుతో పాటు , సిబ్బంది పాల్గొన్నారు.

## మతసామరస్యం, దేశ సమగ్రతకు సీపీఎం కృషి



**సీతానగరం మే 29 మేజర్ న్యూస్:** దేశంలో జమ్మూకాశ్మీర్లో పహల్గాం లో పర్యాటకులను టెర్రరిస్టులు బలిగొన్న సంఘటనలో ఖండించడంలో దేశ ప్రధాని ప్రదర్శించిన ఐక్యత సమైక్యత స్ఫూర్తి ప్రజలందరినీ ఒక్కతాటిపై నిలిచేలా చేసిందని సిపిఎం పార్టీ మండల కన్వీనర్ రెడ్డి ఈశ్వరరావు అన్నారు. ఈ మేరకు చినబోగిలి లో మే 30 వరకు సమైక్యత యాత్రలకు పిలుపులో బాగా ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాక్ ప్రేరేపిత ఉగ్రవాద చర్యలకు వ్యతిరేకంగా ఆపరేషన్ సింధూరం భారత ప్రభుత్వం అమలు చేసింది. ఈ సందర్భంలోనే కొన్ని శక్తులు ఉగ్రవాదానికి మతంతో ముడేసి ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నాయని, ఈ శక్తులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎదుర్కోవాలని సిపిఎం పిలుపునిచ్చింది. మే 30 వరకు మతసామరస్యం దేశ సమగ్రత పరిరక్షణ కోసం సమైక్యతాయాత్రలు జరపాలని తెలిపింది ఈ యాత్రలకు సంబంధించిన ప్రచార కరపత్రాన్ని పార్టీ శాఖ ఆధ్వర్యంలో విడుదల చేసింది. ఉగ్రవాద వ్యతిరేక పోరాటాన్ని రెండు మతాల మధ్య దేశాల మధ్య యుద్ధం గా మార్చవద్దని సిపిఎం మొదటి నుంచి కోరుతున్నది ఉగ్రవాదాన్ని వదిలిపెట్టి బిజెపి బాధితులు లౌకికవాదులు మైనారిటీలపై విసుం కక్కుతున్నది పెహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారి కుటుంబ సభ్యులపై మహిళలను గౌరవం లేకుండా బరితెగించి మతోన్మాదుల అవమానకరమైన వ్యాఖ్యలు చేస్తున్నారు,రక్షణ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ ప్రభుత్వ ప్రకటన చదివిన పాపానికి వారి కుమార్తెను కూడా వదలకుండా అసభ్యకరంగా మాట్లాడుతున్నారు.ఎంత జరుగుతున్న మోడీ నోరెత్తి ఖండించలేదు ఆ మూకలపై ఏ చర్య తీసుకోలేదు, ఇదంతా మోడీ అండ్ కంపెనీ మతోన్మాదులు రెచ్చగొట్టి అలజడులు పెంచడమే ఉద్దేశం ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం లౌకిక పార్టీ దేశ సమైక్యతను మత సామ్రాజ్యాన్ని రాష్ట్రాల హక్కులను కాపాడడంలో ఎప్పుడు ముందుండేది నేడు అది నిర్వహిస్తున్న పాత్ర భిన్నంగా ఉంది ఎన్డీఏలో భాగస్వామిగా ఉంటూ బిజెపి మతోన్మాదానికి వంతు పాడుతుంది ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో అన్ని తరగతులు మతం కులం వర్గాలు ప్రజల తీసుకోవాలని మతపరమైన విభజనకు తావులే తావు లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నది బిజెపి చేస్తున్న ఈ విభజన రాజకీయాలను ప్రజలంతా తిప్పుకొట్టి మన దేశ సమైక్యత ను కాపాడు దాంట్లో ప్రజలందరూ ఐక్యంగా ఉండాలని సిపిఎం పార్టీ విజ్ఞప్తి చేస్తుంది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండలకమిటీ సభ్యులు జి. వెంకటరమణ, బి. అప్పారావు, సిహెచ్, కృష్ణ, పార్టీ సానుభూతి పరులు చుక్క చిన్న, గంగరాజు, యస్, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, బిసి, గిరిజన సంక్షేమ హాస్టల్ పరిశీలన



**పార్వతీపురం, మే 29, మేజర్ న్యూస్ :** జిల్లాలోని పలు హాస్టల్స్ ను అదనపు జడ్జి మరియు ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జె.సౌమ్య జోసెఫిన్ గురువారం సందర్శించారు. జియ్యమ్మవలస, చినమేరంగిలోని ఎస్సీ, బిసి, గిరిజన సంక్షేమ హాస్టల్స్ లోని వసతులను ఆమె పరిశీలించారు. విద్యార్థులు పడుకునే గదులు, హాస్టల్ పరిసరాలను, బాత్రూంలు, వంట గదిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. హాస్టల్ రికార్డులను పరిశీలించారు. హాస్టల్స్ పునఃప్రారంభించినప్పుడు మళ్ళీ వస్తానని, అప్పటికి మరమ్మతులు చేయించాలని, ఫ్యాన్లు, లైట్లు సక్రమంగా పని చేసేలా చూడాలని వార్డెన్ శ్రీనివాసరావుకు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని, స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని ఆమె పేర్కొన్నారు.

## జంఝావతి బాధిత గ్రామాల్లో బైక్ యాత్ర...!




**గుమ్మలక్ష్మీ పురం, మే 29, మేజర్ న్యూస్:** కొమరాడ మండలం, రాజ్యలక్ష్మి పురం గ్రామ సమీపంలో గల జంఝావతి బాధిత గ్రామాలలో గురువారం జంఝావతి సాధన సమితి ప్రతినిధులు బైక్ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం పార్వతీపురం లోని రాయగడ రోడ్డు వివేకానంద కాలనీ వద్దగల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి బైకు యాత్రను జంఝావతి సాధన సమితి కార్యాచరణ కన్వీనర్ మరిశర్ల మాలతి కృష్ణమూర్తి ఆ సమితి ప్రతినిధులు వంగల దాలి నాయుడు, పాలక రంజిత్ కుమార్, ఈవి నాయుడు, తీళ్ళ గౌరీ శంకరరావు, వారణాసి శ్రీహరి, చుక్క చంద్రరావు, సిగడం భాస్కరరావు, ఎన్.బాలరాము, మేడిశెట్టి రామచంద్రరావు, చల్లారపు వెంకట నాయుడు తదితరులతో కలిసి బైక్ యాత్రను ప్రారంభించారు. కొమరాడ మండలంలోని శివిని, విక్రమపురం, అర్తాం, స్వామి నాయుడు వలస, గంగ రేగువలస, జంఝావతి జంక్షన్, రాజ్య లక్ష్మీపురం, కంది వలస, కుమ్మరి గుంట, కొత్త కంభవలస, అంకుళ్ళ వలస, సుందరాపురం తదితర గ్రామాలలో బైక్ యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆయా గ్రామాల సర్పంచులు పెద్దలతో మాట్లాడుతూ, గత ఐదు దశాబ్దాలుగా మనల్ని ఊరిస్తున్న జంఝావతి పూర్తిస్థాయి ప్రాజెక్టు సాధనకు కలిసి రావాలని పిలుపునిచ్చారు. రైతులంతా ముక్తకంఠంతో జంఝావతి కావాలని ఎలుగెత్తి కోరితే ప్రభుత్వాలు దిగివచ్చి జంఝావతి ప్రాజెక్టును పూర్తిచేస్తాయన్నారు. ఒడిస్సాలో, ఆంధ్రప్రదేశ్లో, కేంద్రంలో అనుకూల ప్రభుత్వాలు ఉండటంతో ఈసారి జంఝావతి ప్రాజెక్టు పూర్తిస్థాయిలో సాధించేందుకు అవకాశం ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలకు చెందిన నాయకులు, రైతు, ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా సంఘాల ప్రతినిధులు, యువత, మహిళలు, రైతు, రైతు సంఘాలు, రైతు కూలీ సంఘాలకు చెందిన ప్రతినిధులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. జంఝావతి సాధన కోసం ఈనెల 30న ఉదయం 9 గంటలకు జంఝావతి ప్రాజెక్టు వద్ద చేపట్టబోయే జల హారతి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే సిపిఐ, కాంగ్రెస్ తదితర పార్టీలు జంఝావతి సాధన సమితి కి తమ మద్దతు ప్రకటించాయన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని పూర్తిస్థాయి ప్రాజెక్టును సాధిస్తే ఈ ప్రాంతం వెనుకబాటు తనం పోతుందని, వలసలు నివారించబడతాయన్నారు. ముఖ్యంగా పేదరికం పోతుందన్నారు. కాబట్టి అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా ప్రారంభమైన సాయినామ సప్తాహ కార్యక్రమం



**గరుగుబిల్లి, మే 29, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయి బాబా ఆలయంలో గురువారం 23వ వార్షికోత్సవము, మరియు 19వ అఖండ సాయి నామ సప్తాహం సంద ర్భంగా పూజా కార్యక్రమాలు ఘనం గా ప్రారంభమయ్యాయి. ఈమేరకు గురువారం ఉదయం కాకడ హారతి, సుప్రభాతసేవ, పాలాభిషేకము,తది తర పూజా కార్యక్రమాలను నిర్వహిం చారు.అదేవిధంగా శ్రీసాయి అష్టో త్తర శతనామావళి పూజ, మధ్యా హ్నం హారతి కార్యక్రమాలు నిర్వ హించారు.అదేవిధంగా శుక్రవారం సామూహిక కుంకుమార్చనలు రెండు, మూడు,నాలుగువ,తేదీలలో వార్షికోత్సవ పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సాయి భిక్షాయాత్ర కార్యక్రమం జరుగుతుందన్నారు.5వ తేదీ ఉదయం శ్రీస్వామివారి మూల విరాట్ కు క్షీరాభిషేకం, విశేష పూజ లు, పూర్ణాహుతి, కంకణవిసర్జన, తదితరపూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు.అఖండసాయి నామ సప్తాహము సందర్భముగా విజయవాడ నుంచి వచ్చిన ప్రత్యేక భజన బృందాలతో ఓంసాయి శ్రీసా యి జయజయ సాయి నామమును ఈవారం రోజులు భజన చేయను న్నారు.గురువారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీషిరిడి సాయి బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అదేవిధంగా వార్షికోత్సవ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదము లు స్వీకరించాలని కోరారు.

## వర్షాలకు కారణంగా సింహాచల క్షేత్రంలో ముందస్తు జాగ్రత్తలు

**విశాఖపట్నం, ఎశీ 29, మేజర్ న్యూస్:** గత నెల 30వ తేదీన సింహాచల క్షేత్రంలో గోడ కూలిన దుర్ఘటనను దృష్టిలో ఉంచుకొని ఈ వర్షాకాలంలో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ఆలయ అధికారులు ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ ఈవో త్రినాధ రావు తెలియజేశారు. గురువారం శ్రీ స్వామి వారి దేవస్థానంలో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బండారు రాంబాబు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి వి ఎస్ రామరాజు ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి పిల్లా శ్రీనివాసరావు బృందంతో ఈవో పలు ప్రాంతాలను పరిశీలించారు . వర్షాల కారణంగా క్యూ లైన్లో భక్తులు ఏ విధమైన ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని ఈఈ రాంబాబును ఆదేశించారు .స్వామి వారి దేవస్థానం కు వచ్చే భక్తులకు మరింత నాణ్యత కూడిన ప్రసాదం అందించాలని నాణ్యత ప్రమాణాలు తూచా పాటించాలని ఆలయ సిబ్బందిని ఈవో త్రినాధరావు ఆదేశించారు. ఆయన ప్రసాదాల పంపిణీ కౌంటర్లను తనిఖీ చేశారు. అక్కడి సిబ్బంది పని తీరును గమనించారు. భక్తులతో మర్యాదగా ప్రవర్తించాలని సిబ్బందికి సూచించారు. ప్రసాదాల స్టోరేజ్ ఇరుకుగా ఉండడాన్ని గమనించారు. వీటిని అదనపు కేంద్రంలోకి మార్చాలని ఆదేశించారు. వీరితో ఆలయ సహాయ కార్య నిర్వహణాధికారి పిల్లా శ్రీనివాసరావు ,డిప్యూటీ ఇంజనీర్ డివిఎస్,రామరాజు. ఆలయ పర్యవేక్షకులు జి వీ ప్రసాద్, పి ఆర్ ఓ నాయుడు తదితరులు ఉన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



**గరుగుబిల్లి, మే 29, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో అంతర్జాతీయ యోగా మాసోత్సవాలలో భాగంగా గురువారం నిర్వహించారు.ఈసందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో చదువు కుంటున్న పిల్లలచే అంగన్వాడి వర్కర్ పల్ల కృష్ణవేణి యోగా చేయించారు. అనంతరం అంగన్వాడి వర్కర్ పల్ల కృష్ణవేణి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలలో యోగా ప్రధానమైనదన్నారు.ప్రతీ రోజు యోగా చేయడం వల్ల మానసిక ప్రశాంతత ఉంటుందన్నారు.ప్రతీ రోజు యోగా చేయడం వల్ల ఆరోగ్యం కాపాడుకోవచ్చున్నారు.యోగాతో మానసిక ప్రశాంతత ఉంటుందని పేర్కొన్నారు.

## సమ్మర్ వాటర్ స్టోరేజీకి స్థల పరిశీలన



**నెల్లిమర్ల, మే 29, మేజర్ న్యూస్:** నగర పంచాయతీకి సంబంధించిన ఊట బావి(సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్) ఏర్పాటు కోసం చంపావతి నదిలో స్థలాన్ని పబ్లిక్ హెల్త్, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు గురువారం సందర్శించారు. స్థానిక ప్రధాన వంతెన సమీపంలో ట్యాంక్ ఏర్పాటుకు అనుకూలంగా ఉందా.. లేదా? అని పబ్లిక్ హెల్త్ విభాగం ఈఈ జ్యోతి, డీఈఈ ఈశ్వర్, ఏఈఈ మణికంఠ, ఇరిగేషన్ డీఈఈ గోవిందరావు, నగర పంచాయతీ కమిషనర్ తారక్ నాథ్ పరిశీలించారు. నెల్లిమర్ల పట్టణంలో తాగునీటి సమస్య ఉందని, అదనపు స్టోరేజ్ ట్యాంక్ అవసరమని తాజా డీఆర్సీ సమావేశంలో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ప్రభుత్వానికి అభ్యర్థించారు. ఆమె అభ్యర్థన మేరకు చంపావతి నదిలో ట్యాంక్ నిర్మాణం నిమిత్తం స్థలాన్ని అధికారులు పరిశీలించారు.

## యోగాతో జీవనాడులు ఉత్తేజం: భాస్కరరావు



**పార్వతీపురం, మే 29, మేజర్ న్యూస్ :** యోగాసనాలతో మానవ జీవనాడులను ఉత్తేజపరుస్తాయని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా,ఎస్.భాస్కర్ రావు అన్నారు. గురువారం స్థానిక వైద్య ఆరోగ్య కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బందికి శిక్షకులు యోగాసనాలపై యోగా గురువు మోహన్ శిక్షణ ఇచ్చారు. ప్రాణాయామం తోపాటు వివిధ భంగిమల యోగాసనాలను వేయించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య , ఆరోగ్య అధికారి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతీ ఒక్కరూ యోగాసనాలు అలవర్చుకొనే విధంగా యోగా గురువుతో శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత రోజుల్లో మానసిక ప్రశాంతత, పని ఒత్తిడిని జయించేందుకు యోగా సాధన ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. నిత్యం యోగా, ధ్యానం జీవితంలో భాగం కావాలని సూచించారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం భాగ్యం కలుగుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. యోగా కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని, ఆరోగ్య ఆంధ్ర సంకల్పాన్ని చేరుకోవాలని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. వైద్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది, సూర్య యోగం శిక్షకులు ఉత్సాహంగా యోగాసనాలు వేశారు. అలాగే స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని కురుపాం, పాలకొండ, సాలూరు లలో యోగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ పి .డి టి.కనక దుర్గా, జిల్లా ఆర్ బి ఎస్ కె కోఆర్డినేటర్ డా, టి.జగన్నాథ రావు, ఐసిడిఎస్ సిడిపిఓలు బి.శ్రీనివాసరావు, జి.సుగుణ కుమారి, ఎస్.సుక్కా, తదితరులు పాల్గొన్నారు.

## మహానాడులో పాల్గొన్న ఎస్.కోట, కురుపాం ఎమ్మెల్యేలు



**గుమ్మలక్ష్మీపురం, మే 29, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నుంచి మూడు రోజులపాటు కడపలో జరుగుతున్న మహానాడులో తెదేపా జాతీయ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తో పాటు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి లు కలిసి ఆయా నియోజకవర్గాలపై పలు అంశాలను చర్చించారు.తమ నియోజకవర్గాల అభివృద్ధి కొరకు అధిక నిధులను మంజూరు చేయాలని కోరారు. అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో చర్చించారు. చంద్రబాబు నాయుడు హయాంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా వారు ఆసాభావం వ్యక్తం చేశారు.

## జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మరో మూడు నెలల పొడిగింపు

**పాలకొండ, మే 29, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలు పాటు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు శ్రీ హిమాన్షు శుక్ల గురువారం ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మే 31 నాటికి అక్రిడిటేషన్ కార్డులు పనిచేస్తున్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడు నెలలు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు ఈ పొడిగింపు సౌకర్యం వర్తిస్తుందని ఆ ప్రకటనలో సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు శ్రీ హిమాన్షు శుక్ల తెలియజేశారు.

## డిఐఇఓగా నాగేశ్వరరావు



**పార్వతీపురం, మే 29, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ గా వై నాగేశ్వరరావు నియమితులయ్యారు. గురువారం జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ ను జిల్లా కలెక్టర్ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇంటర్మీడియట్ విద్య ప్రమాణాలు మెరుగు పరచడం, మంచి ఫలితాలు సాధించడం పట్ల దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.

## ఐటీఐలో యోగాంధ్ర పై వ్యాసరచన పోటీలు



**సీతంపేట, మే 29, మేజర్ న్యూస్:** యోగాంధ్ర పై స్థానిక ఐటీఐ లో వ్యాస రచన పోటీలు గురువారం ప్రిన్సిపాల్ గోపాల కృష్ణ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ పోటీల్లో ప్రథమ స్థానం టి ఝాన్సీ, ద్వితీయ, తృతీయ స్థానాలు ఏ చిన్నా రావు, జె గౌతమ్ లు సాధించారు ఎంపీడీఓ బిబి మిశ్రా, డిప్యూటీ ఎంపిడిఓ రామకృష్ణ, ఆయుర్వేద డాక్టర్ నందిని, ఐటీ ఐ సిబ్బంది పాల్గొన్నారు

## యోగాతోనే ఆరోగ్యం



**సీతంపేట, మే 29, మేజర్ న్యూస్:** యోగా తోనే ఆరోగ్య భద్రత సాధ్యమని ఆయుర్వేద వైద్యులు డాక్టర్ నందిని అన్నారు. గురువారం సీతంపేట ఒకటవ సచివాలయం లో యోగా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ బి బి మిశ్రా, పంచాయతీ కార్యదర్శి బి రామ క్రిష్ణ, ఎం ఈ ఓ ఆనంద్ రావు, వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




## జూన్ 5న సామూహిక మొక్కలు నాటే కార్యక్రమం

### కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం, మే 29, మేజర్ న్యూస్ :** పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లాలో జూన్ 5వ తేదీన సామూహిక మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. వనం మనం కార్యక్రమం క్రింద జూన్ 5న మొక్కలు నాటే కార్యక్రమంపై గురువారం సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రెండు లక్షల మొక్కలు నాటుట లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జిల్లాలో పచ్చదనం శాతం పెంచడమే లక్ష్యమని చెప్పారు. జిల్లాలో 38 శాతం పచ్చదనం ఉందని, దానిని 50 శాతంకు పెంచాలని యోచిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

అటవీశాఖ మొక్కలు పంపిణీ చేయాలని, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, ఉద్యాన శాఖ, అటవీ శాఖ, జలవనరుల శాఖ తదితర శాఖలు కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అటవీ అధికారి జి.ఏ.పి.ప్రసూన, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి



**సీతానగరం మే 29 మేజర్ న్యూస్:** కుట్టు మిషన్ల శిక్షణ కార్యక్రమాన్ని దరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఎంఎల్ఎన్ ప్రసాద్ కోరారు ఈ మేరకు గురువారం నాడు సీతానగరం జిల్లా పరిషత్ పాఠశాల లో బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం బ్యాచ్ ల వారిగా 90 రోజుల కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు . ఫస్ట్ బ్యాచ్ లో 67 మందికి ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 వరకు శిక్షణ ఇస్తున్నట్లు.ఇదివరకే కుట్టు మిషన్ల శిక్షణ కార్యక్రమానికి సంబంధించి బీసీ కార్పొరేషన్ ద్వారా 123 మంది దరఖాస్తు చేసుకున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ రాలు ఈదుబిల్లి ఉమామహేశ్వరి తో పాటు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ఉన్నారు.

## సబ్ జైల్ ఆకస్మిక తనిఖీ



**పార్వతీపురం/సీతా నగరం, మే 29, మేజర్ న్యూస్:** : విజయనగరం న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి డా:ఎ. కృష్ణ ప్రసాద్ గురువారం స్థానిక సబ్ జైల్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. జైలులో వసతులను పరిశీలించారు. ఖైదీలతో ముఖాముఖి మాట్లాడి పరిస్థితులు పట్ల ఆరా తీశారు. నాణ్యమైన ఆహారం అందుతుందా అని ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. నిబంధనల ప్రకారం నడుచుకోవాలని ఆదేశించారు. చక్కటి నడవడిక, నైతిక విలువలు వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన తెలిపారు. జైలు రికార్డులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు జడ్జి, ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జె. సౌమ్య జోసెఫిన్ పాల్గొన్నారు.


జనం కోసమే
సూర్య
www.suryaa.com
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం..
బి. శ్రీనివాసరావు
ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్
9110383594

## వైయస్సార్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి



**పాలకొండ, మే 29, మేజర్ న్యూస్ :** వైస్సార్ కాలనీ లో మౌళిక సదుపాయాలు కల్పించాలని సిపి ఐ నియోజకవర్గ కార్యదర్శి బుడితి అప్పలనాయుడు డిమాండ్ చేశారు.గురువారం నగర పంచాయతీ కమీషనర్ కు విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేది వర్షాకాలం ప్రస్తుత వైఎస్ఆర్ కాలనీ లో నివాసం ఉండటం విషసర్పాలతో చలగాటంగా ఉందని కాలనీవాసులు సిపిఐ దృష్టికి తీసుకురాగా నిన్న పర్యటన చేసి ఆ కాలనీవాసులతో కలసి నగర పంచాయతీ కమిషనర్ కి విజ్ఞాపన పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీలో ఉన్న ప్రధాన సమస్యలైనా వీధిలైట్లు లేకపోవడంతో మనిషి ఎత్తుకు పైగా పెరిగిన దెబ్బ గడ్డ పిచ్చి మొక్కలు వల్ల విష సర్పాలకు నిలింగ మారిందని కావున రాత్రిపూట ఇంట్లో నుంచి బయటకు రావాలంటే భయంకరమైన పరిస్థితి ఏర్పడిందని విష సర్పాలకు నిలయంగా ఉందని కావున పోయిన విద్యుత్ బల్బులను మార్చి కొత్తవేయాలని కమిషనర్ దృష్టికి తీసుకురాగా దాని కాంట్రాక్టర్ ఎవరో మాకు తెలియదు విద్యుత్ శాఖ వారు మా నగర పంచాయతీకి ఆ వ్యవస్థను అప్పజెప్పలేదు. అక్కడున్న ప్రజలకు విద్యుత్ సౌకర్యం కల్పించడంలో మా వంతు కృషి చేస్తామనిహామీ ఇచ్చారు. విశ్వసర్పాలకు నిలయంగా ఉన్న గడ్డి ని చంపడానికి గడ్డి మందు జల్లి గడ్డిని నివారించాలని కోరగా పై అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని తెలిపారు. దోమలు విపరీతంగా మా పై దాడి చేస్తున్నాయి కావున స్ప్రే చేయించాలని కోరడమైనది.రోడ్లు కాలువల గురించి హౌసింగ్ వారు దృష్టిలో పెడతామని తెలిపారు. కమిషనర్ గారిని కలిసిన వారిలో పట్నాన తవిటి రాజు,రాంబాబు, లక్ష్మి తదితరులు ఉన్నారు.

## నేటి నుండి గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు బదిలీలు

**సీతంపేట, మే 29: మేజర్ న్యూస్:** సీతంపేట ఐటీడీఏ పరిధిలో గిరిజన సంక్షేమ శాఖ లో వివిధ కేటగిరీలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కు శుక్రవారం నుండి బదిలీలు ప్రక్రియ ప్రారంభం కానుందని డిడి అన్న దొర గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం ప్రధానోపాధ్యులు, స్కూల్ అసిస్టెంట్ లు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్సు, ఎల్ ఎఫ్ హెచ్ ఎం లు కు బదిలీలు ఉంటాయాన్నారు. అలాగే ఎస్ జి టి లు, తెలుగు, హిందీ పండిట్స్, నాల్గవ తరగతి ఉద్యోగులు కుక్, కామాటి, వాచ్మెన్స్, క్రాఫ్ట్ టీచర్స్ కు బదిలీలు జరుగు తాయని డిడి అన్న దొర తెలిపారు

## రేషన్ పంపిణీలో అవకతవకలు పాల్పడితే కఠిన చర్యలు



**రామభద్రపురం, మే 29, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జూన్ 1 నుంచి 15 తేది వరకు రేషన్ డీలర్లు ఆధ్వర్యంలో డిపోల్లో ఉదయం 8గంటలు ఉండి 12 గంటల వరకు మధ్యాహన్ నాలుగు గంటల నుండి రాత్రి 8 వరకు రేషన్ పంపిణీకు చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ ఆకుల సులోచన రాణి డీలర్లకు సూచించారు గురువారం తాసిల్దార్ కార్యాలయంలో డీలర్లతో సమావేశం నిర్వహించారు ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ రేషన్ పంపిణీ విసయుంలో ఎటువంటి అవకతవకులు పాల్పడకుండా సక్రమంగా పంపిణీ చేయాలని సూచించారు రేషన్ పంపిణీ విషయంలో గ్రామాల్లో దండోరు వేయించి ప్రజలకు అవగాహన కల్పించాలని అమే సూచించారు ఈ సమావేశంలో సి ఎస్ డి టి డీలర్ సంఘ జిల్లా అధ్యక్షులు చౌక్కాపు రామారావు మండల లో డీలర్లంతా పాల్గొన్నారు

## గ్రామ రెవెన్యూ సిబ్బందితో సమీక్ష సమావేశం



**బాడంగి, మే 29, మేజర్ న్యూస్:** స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లతో గురువారం తహశీల్దార్ కే సుధాకర్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖకు సంబంధించిన పలు కీలక అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది. ప్రధానంగా నీటి తీరువా డేటా ఎంట్రీలను వేగంగా పూర్తి చేయడం, నీటి తీరువా వసూళ్లను గణనీయంగా పెంచడం, సాదాబైనమా కేసుల పరిష్కారం వంటి అంశాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తహశీల్దార్ సూచించారు. అలాగే, అన్నదాత సుఖీభవ పథకం అమలులో పురోగతి, కౌలు రైతులకు కార్డుల పంపిణీ, ఎల్ పి సి ఎస్ జారీ, జీవో ఎంఎస్ నెంబర్ 23, 30 అమలు, పి జి ఆర్ ఎస్ ఫిర్యాదుల పరిష్కారం, మరియు రీ సర్వే జి టి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.సర్వే, డేటా ఎంట్రీ, వసూళ్లు మరియు రైతులకు సంబంధించిన సేవలలో పారదర్శకత, సమర్థత పెంచేందుకు అధికారులు కృషి చేయాలని తహశీల్దార్ సమావేశంలో పలు విభాగాల అధికారులతో పాటు రెవెన్యూ సిబ్బందికి సూచించారు.

## విజయనగరం జిల్లా వైఎస్సార్ సీపీ జనరల్ సెక్రటరీగా వేణుగోపాల్ నాయుడు



**బొబ్బిలి,మే 29: మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లా వైఎస్సార్ సీపీ జనరల్ సెక్రటరీగా శంభంగి వేణుగోపాల్ నాయుడు ను మాజీ ముఖ్యమంత్రి మరియు పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నియమించారు. ఈ మేరకు విజయనగరం జిల్లా వైయస్సార్సీపి జనరల్ సెక్రెటరీగా మరయు ఎస్.టి విభాగం , చేనేత విభాగం , వాణిజ్య విభాగం , సంస్కృతిక విభాగం , డాక్టర్ల విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించారు.ఈ సందర్భంగా శంబంగి వేణు గోపాల్ నాయుడు కి పలువురు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## నేడు తోటపల్లి ఐటీడీఏ పార్క్ వద్ద యోగా కార్యక్రమం



**గరుగుబిల్లి, మే29, మేజర్ న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని తోటపల్లి ప్రాజెక్టు ఐ టి డి ఏ పార్క్ వద్ద శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా కార్యక్రమమును నిర్వహిస్తున్నామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడించారు.మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా నిర్వహిస్తున్న యోగా కార్యక్రమానికి పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ తో పాటు, పలువురు జిల్లా అధికారు లు హాజరు కానున్నారని తెలిపారు. ఈమేరకు మండల స్థాయి అధికారు లు హాజరు కావాల్సి ఉందని ఎంపీ డీవో పేర్కొన్నారు.అదే విధంగా గ్రామ పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది యోగ కార్యక్రమంకు హాజరు కావాలని తెలిపారు.యోగా కార్యక్రమంకు హాజరయ్యే ఆయా శాఖల అధికారులు యోగా కార్యక్రమమును చేపట్టే సమయంలో ఆసనం వేసుకునేందుకు ఒక మేట్ ను తీసుకుని రావలసి ఉందని ఎంపీ డీవో పైడితల్లి తెలిపారు.

## 31నే సామాజిక పెన్షన్ల పంపిణీ

**లక్కవరపుకోట, మే 29, మేజర్ న్యూస్:** ఈనెల 31 నే సామాజిక పెన్సిల్ పంపిణీ జరుగుతుందని ఎం పి డి ఎస్ అప్పారావు తెలిపారు ఒకటో తారీఖున పంపిణీ చేసిన పెన్షన్ ముందుగానే పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు ఒకటో తారీకు ఆదివారం రావడంతో ఈ ప్రభుత్వం ఈ విధంగా ముందస్తుగానే పెన్షన్లు ఇచ్చే లా ఆదేశించిందని ఈ చర్య వలన ఇటు ఉద్యోగస్తులకు లబ్ది దారులకు ఎటువంటి ఇబ్బంది ఉండదని ఆయన అన్నారు.

## నవధాన్యాలతో భూసారం పెరుగుదల




**పాచిపెంట, మే 29, మేజర్ న్యూస్:** నవధాన్యాలు సాగు చేసి కలియ దున్నడం ద్వారా భూసారాన్ని పెంచవచ్చని భూమిలో ఎంత ఎక్కువ సేంద్రియ పదార్థం ఉంటే అంత ఎక్కువగా రసాయన ఎరువులు పై ఆధారపడడం తగ్గుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి కే తిరుపతి రావు అన్నారు. మండలంలో చెరుకుపల్లి గ్రామంలో రైతు మన్యం చంద్రశేఖర్ తన ఐదు ఎకరాల పొలంలో వేసిన ఎక్కువగా పెరిగిన నవధాన్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేలలో ఎన్ని ఎక్కువ రకాలను వేసి కలియ దున్నితే అంతా ఎక్కువ సూక్ష్మజీవులు వేర్ల వ్యవస్థ చుట్టూ చేరి జీవ ద్రవ్యాన్ని పెంచుతాయని అన్నారు. నేలలో ఎంత ఎక్కువగా జీవ వైవిధ్యం ఉంటే నేలలు అంత ఎక్కువగా సారవంతం అవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా రైతు చంద్రశేఖర్ మాట్లాడుతూ తాను 18 రకాల విత్తనాలను కంది, గోంగూర, తోటకూర, అలసందలు, పెసర, మినుము, మొక్కజొన్న, చోడి, గంటిలు, తెల్ల జొన్న వంటి విత్తనాలను చల్లానని ఇప్పుడు ఏపుగా పెరిగాయని కలియ దున్నిన తర్వాత మూడు ఎకరాలలో మొక్కజొన్న రెండు ఎకరాలలో పసుపు పండిస్తానని తెలిపారు. వరి పంటకు ముందు కూడా రైతులందరూ నవధాన్యాలు వేసుకుని కలియ దున్నుకుంటే నేల సారవంతమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ నాగమణి, ఏపీ సీఎం అఫ్ ప్రతినిధులు విజయ్ మరియు సురేష్ పాల్గొన్నారు.

## కోర్టు నిర్మాణం పనులను ప్రారంభించిన జూనియర్ సివిల్ జడ్జి హేమా శ్రవంతి



**బొబ్బిలి, మే 29: మేజర్ న్యూస్:** బొబ్బిలి కోర్ట్ నిర్మాణ పనులలో భాగంగా కోర్టు నిర్మాణ స్థలంలో గురువారం భవన నిర్మాణ పనులు బొబ్బిలి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి జె. హేమ శ్రవంతి ప్రాంభించినారు. ఈ కార్యక్రమానికి బార్ అధ్యక్షులు ఎం. ఆనందకుమార్, ఉపాధ్యక్షులు ఆర్. వి. ఎస్. ఎస్ .ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బి. ఎస్.ఆర్. మూర్తి, ఇతర కార్యవర్గ సభ్యులు, మాజీ అద్యక్షులు పి. మోహన మురళీ కుమార్, జి.జి.కె.ఎస్. శర్మ, న్యాయవాదులు అమరాపురం రామకృష్ణ, జాగారాపు శ్రీనివాసరావు, సి.పి.డెబిల్యు ఇంజనీర్ శ్రీనివాసరావు తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రీ సర్వే జి టి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.సర్వే, డేటా ఎంట్రీ, వసూళు మరియు రైతులకు సంబంధించిన సేవలలో పారదర్శకత, సమర్థత పెంచేందుకు అధికారులు కృషి చేయాలని తహశీల్దార్ సమావేశంలో పలు విభాగాల అధికారులతో పాటు రెవెన్యూ సిబ్బందికి సూచించారు

## చలివేంద్రంలో దర్శనమిస్తున్న ఖాళీ కుండలు



**బొబ్బిలి, మే 29: మేజర్ న్యూస్:** బొబ్బిలి మున్సిపల్ కార్యాలయం ముందు చలివేంద్రం దిష్టి బొమ్మలా కనపడుతుంది. కుండలో నీళ్ళు తాగుదాం అని చూస్తే ఖాళీ కుండలు దర్శనమిస్తుంది. ఇది ప్రజా సౌకర్యం . పని వారి పనితనం. దాహార్తిలకు తాగు నీరు అని పేపరులకు ప్రకటనలు తప్ప ఆచరణలో ఇది లోపము.కమీషనర్ మంచి చేయాలనితపనతో ఏర్పాటు చేసినా క్రింద పని చేసిన సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ప్రజలు తిట్టుకుంటున్నారు. దిష్టి బొమ్మలా రెండు కుండలు, ఒక టబ్బు అనిపరిశీలించి బాటసారులకు నీటి సౌకర్యాన్ని కల్పించాలని సామాజిక సేవకులు రాజముద్రి గోవిందరావు కోరారు.

## జూన్ 4న కూటమికి వ్యతిరేకంగా వెన్నుపోటు దినం :వైసీపీ



**చీపురుపల్లి, మే 29, మేజర్ న్యూస్:** ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చెయ్యకుండా మోసం చేసిన కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా జూన్ 4న వైసీపీ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నట్టు వైసీపీ నాయకులు ప్రకటించారు. స్థానిక వైస్సార్ పార్టీ కార్యాలయంలో చీపురుపల్లి నియోజకవర్గం ముఖ్య నాయకులతో జడ్పీ చైర్మన్, జిల్లా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, మాజీ పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర వైస్సార్సిపి పి.ఏ.సి. సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ లు బుధవారం సమావేశమయ్యారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి జూన్ 4 కి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చక కూటమి ప్రభుత్వం ప్రజలకు వెన్నుపోటు పొడిచిన సందర్భంగా జూన్ 4వ తేదీన వెన్నుపోటు దినం గా వైస్సార్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ప్రకటించినట్టు చెప్పారు. తమ పార్టీ ప్రజలు తరుపున, ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చెయ్యకుండా ప్రజలకి వెన్నుపోటు పొడిచినందుకు జూన్ 4 న వెన్నుపోటు దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా చీపురుపల్లి పట్టణంలో ఆంజనేయపురం, కొత్త పెట్రోల్ బంక్ మామిడికాయల సాల వద్ద నుండి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలుతో ర్యాలీ గా మూడు రోడ్డు ల జంక్షన్ గుండా గాంధీ జంక్షన్ వరకు వెళ్లి అక్కడ నుండి మెయిన్ రోడ్ గుండా తహసీల్దార్ ఆఫీస్ కి వెళ్లి కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలకు చేసిన మోసం వెన్నుపోటు పై వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందని, కావున అందరూ పాల్గొని జూన్ 4వ తేదిన జరగబోయే వెన్నుపోటు దినం విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమములో చీపురుపల్లి నియోజకవర్గ నాయకులు కే.వీ.సూర్యనారాయణ రాజు, ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మీసాల వరహాల నాయుడు, బెల్లాన వంశీ కృష్ణ, తాడ్డి వేణుగోపాల్, కోట్ల వెంకటరావు, బూర్లే నరేష్, మీసాల విశ్వేశరావు, వాకాడ శ్రీను, సీర అప్పలనాయుడు, కరిమజ్జి శ్రీను, బెల్లాన త్రినాథరావు, దన్నాన జనార్ధన, పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తోటపల్లి చివరి ఆయకట్టుకు సాగునీరు అందేలా చర్యలు

### సబ్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి



**పాలకొండ, మే 29: మేజర్ న్యూస్:** తోటపల్లి చివరి ఆయకట్టు కు సాగు నీరు అందేలా చర్యలు తీసుకుంటానని పాలకొండ సబ్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి హామీ నీచ్చారు. సబ్ కలెక్టర్ కార్యాలయం లో గురువారం సంయుక్త సమావేశం ఏర్పాటు చేశారు. తోటపల్లి బ్యారేజ్ వద్ద పాత కుడి ఎడమ కాలవాలకున్న షట్టర్సు సరిగా పనిచేయకపోవడం వలన నీటి ప్రవాహాన్ని నియంత్రించలేని స్థితిలో ఉండటంవల్ల ప్రధాన సమస్య ఎదురవుతుందని చెప్పగా దీనిపై జల వనరుల శాఖ డి.ఇ.ఇ గనిరాజు మాట్లాడు 16 లక్షల రూపాయలు వ్యయంతో షట్టర్స్ ఏర్పాటు చేయుటకు సాంకేతిక పరమైన అనుమతులు వచ్చేయని తదుపరి టెండర్ ప్రక్రియ పూర్తి చేసి ఖరీఫ్ సీజన్ సాగునీరు విడుదల చేసే నాటికి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.ప్రధాన సమస్యలైనా కాలువలో ఉన్న పూడికలను,తుప్పలు,డొంకలను తొలగించాలని కోరగా వాస్త పరిస్థితులను సంబంధిత జల వనరుల శాఖ డి ఇ ఇ గని రాజుగారు ద్వారా తెలుసుకోవడం జరిగింది.ఆధునీకరణ పనులు పూర్తయితే గాని పూర్తిస్థాయిలో సాగునీరు ఇవ్వడం ఇబ్బందికరమైన పరిస్థితి. ప్రస్తుత కాలువపై ఉన్న కట్టడాలు కూలిపోయి పనిచేయని పరిస్థితిలో ఉన్న కారణంగా చివరి వరకు సాగునీరు ఇవ్వడం కోసం నా వంతు ప్రయత్నం చేయిస్తానని సబ్ కలెక్టర్ హామీ ఇచ్చారు. కుడి,ఎడమ కాలువ పరిధిలో 38 మంది లస్కర్ లు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం పని చేస్తున్న వారిలో వయసు మల్లుతున్నవారు ఉన్నారని ప్రస్తుతం 31 మంది అవసరం ఉందని సాధన సమితి కార్యదర్శి బుడితి అప్పలనాయుడు విషయాన్ని వివరించగా దీనిపై జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నో ఏళ్లగా సమస్యలు వెంటాడుతున్న నేపథ్యంలో బ్యారేజీ మరియు పాలకొండ డివిజన్ వారితోను మరియు తోటపల్లి ప్రాజెక్ట్ కమిటీ వారి తో కలిపి సమావేశం ఏర్పాటు చేయాలని విజ్ఞాపన పత్రం ఇవ్వగా సాధన సమితి కోరిన ప్రాప్తికి సంయుక్త సమావేశం జూన్ 4న నిర్వహించుటకు కావలసిన వారిని పిలిపించాలని జల వనరుల శాఖ డి.ఇ.ఇ గనిరాజు బాధ్యతలు అప్పజెప్పారు. సాగునీటి సమస్యపై రైతుల ఆందోళన చెందువలసిన పనిలేదని అవసరమైన మేరకు తగినంత సమయాన్ని కేటాయించి సాగు మీరు ఖరీఫ్ సీజన్లో అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సాధన సమితి అధ్యక్ష కార్యదర్శులు చేబోదుల లక్ష్మీనారాయణ,బుడితి అప్పలనాయుడు,రౌతు సోంబాబు (అధ్యక్షులు)గుడివాడ నీటి సంఘం సాధన సమితి నాయకులు కోరాడ బాబు,గురుబిల్లి అప్పలనాయుడు(జిల్లా గౌరవ అధ్యక్షులు)ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, వావిలపల్లి రమణమూర్తి(జిల్లా ఉపాధ్యక్షులు)ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు సాధన సమితి నాయకులు బివి రమణ,గుడివాడ నీటి సంఘం డైరెక్టర్ పామోటి వైకుంఠ రావు, వడమ నీటి సంఘం డైరెక్టర్ అంపోలు చిన్నమనాయుడు,విశ్రాంతి ఉద్యోగ సంఘాల నాయకులు కనపాక చౌదరి నాయుడు తదితరులు ఉన్నారు.

## నేడు గ్రోత్ సెంటర్ ఏరియాలో విద్యుత్ నిలుపుదల

**బొబ్బిలి, మే 29: మేజర్ న్యూస్:** బొబ్బిలి మున్సిపాలిటీ పరిధిలో 33/11 కెవి గ్రోత్ సెంటర్ సబ్ స్టేషను, బొబ్బిలి నుండి వచ్చినటువంటి 11 కె వి ఇండస్ట్రియల్, హెరిటేజ్ ఫీడర్లు ప్రక్కనున్న చెట్టు కొమ్మలు తొలగించడం జరుగుతుందని ఎఇ ఆవాల అనంతరావు తెలిపారు.ఈ మేరకు రేపు అనగా శుక్రవారం ఉదయం 7 గంటల నుండి మద్యాహ్నాం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. అందవలన గ్రోత్ సెంటర్ ఇండస్ట్రియల్ ఏరియాలో పైన తెలిపిన ఫీడర్లు పరిధిలో ఉన్న పరిశ్రమలు కు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుంది. ఇతర ప్రాంతాల నుండి అవకాశం ఉన్న ఏరియాలకు విద్యుత్ సరఫరా ఇవ్వబడును. అందుకు విద్యుత్ సరఫరా ఆగిన ప్రాంతంలోని పారిశ్రామిక వినియోగదారులు అందరూ సహకరించవలసినదిగా బొబ్బిలి ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీ ఆవాల అనంతరావు తెలిపారు.

## కడప దర్గాను దర్శించుకున్న ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, మే 29: మేజర్ న్యూస్:** బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) కడప దర్గాను దర్శించుకున్నారు.ఈ మేరకు ఎమ్మెల్యే బేబినాయన కడప లో జరుగుతున్న మహానాడుకు హాజరైన విషయం తెలిసిందే. అనంతరం బుధవారం మధ్యాహ్నాం ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా కొలిచే లికడప దర్గాను దర్శించుకున్నారు. ఈ మేరకు దర్గా పెద్దలు ఎమ్మెల్యే బేబినాయన కి స్వాగతం పలుకగా, శ్రీ బేబీనాయన చాదర్ సమర్పించి, ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.

## వేసవి విజ్ఞానశిబిరానికి అధిక సంఖ్యలో విద్యార్థులు హాజరు



**గరుగుబిల్లి, మే 29, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శాఖా గ్రంధా లయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞానశిబిరం కొనసాగుతోంది. ఈకార్యక్రమంలో భాగంగా విద్యార్థు లకు పలు కార్యక్రమాలను నిర్వ హిస్తున్నారు.ఈమేరకు స్టోరీ టెల్లింగ్ లో భాగముగా గురువారం క్రీడా పోటీల్లో భాగంగా చదరంగం క్యారం బోర్డు తదితర ఆటల పోటీలను నిర్వహించామని శాఖా గ్రంధాల యం నిర్వాహకులు నల్ల మధు సూదనరావు తెలిపారు.అదేవిధంగా ప్రతిరోజు వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఈసందర్భంగా మధుసూదనరావు పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నాం 12 గంటల వరకు కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈవేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులు అధికసం ఖ్యలో పాల్గొంటున్నారని పేర్కొ న్నారు.ఈకార్యక్రమములో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## సబ్ జైలును పరిశీలించిన జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కృష్ణ ప్రసాద్



**బొబ్బిలి, మే 29: మేజర్ న్యూస్:** సబ్ జైలు లో మౌళిక సదుపాయాల కల్పన లో అలసత్వం వహించ వద్దని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు లీగల్ సర్వీసెస్ చైర్మన్ ఎ. కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు గురువారం బొబ్బిలి సబ్ జైలు ను పరిశీలించారు.అనంతరం సబ్ జైలులో స్టోర్ రూం, వంటగది, వాష్ రూమ్, ఖైదీ లో గదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సిహెచ్ ఎల్ వి ప్రసన్న కుమార్, కె. లక్షుంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీ దొంగల బీభత్సాన్ని చేధించిన పోలీసులు



- దోపిడీలో చీపురుపల్లి మండలం గచ్చలవలస కు చెందిన వ్యక్తి కీలక పాత్ర.....
- అక్రమ సంపాదనే లక్ష్యంగా
- దోపిడీలకు శ్రీకారం.....
- పట్టు బడింది 8 మంది, పరారీలో మరో ఇద్దరు....
- డీఎస్పీ ఎస్ రాఘవులు

**చీపురుపల్లి, మే 29 మేజర్ న్యూస్:** పట్టణంలోని మెయిన్ రోడ్ లో సంచలనం సృష్టించిన దోపిడి దొంగల బీభత్సాన్ని పోలీసులు ఛేదించారు. ఈనెల 23 న వారణాసి సురేష్ ఇంటిలో జరిగిన దోపిడికి సంబంధించిన దొంగలు ముఠాలోని 8 మంది సభ్యులను అరెస్టు చేశామని చీపురుపల్లి డీఎస్పీ యస్ రాఘవులు తెలిపారు. బుధవారం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంబంధిత వివరాలు ఆయన వెల్లడించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో త్వరితగతిన దోపిడీకి పాల్పడినవారిని పట్టుకున్నట్టు చెప్పారు. ఈ సంఘటనకు సంబంధించి మండలంలోని గచ్చులవలస గ్రామానికి చెందిన ఎమ్ సూర్యారావు ప్రధాన పాత్ర వహిస్తూ దోపిడీకి దొంగలు పాల్పడ్డారని తెలిపారు. సూర్యారావు గతంలో భూ వ్యాపారాలు, కాయిన్ బిజినెస్ లు చేస్తూ అక్రమ ఆదాయానికి అలవాటుపడి ఈ నేరానికి వ్యూహరచన చేసినట్టు ఉందన్నారు. సూర్యరావు తన స్నేహితుడైన నక్క అప్పలరాజు ద్వారా పది సంవత్సరాల క్రితమే చీపురుపల్లిలోని వారణాసి సురేష్ ఇంట్లో రూ.కోట్ల నగదు, కేజీల కొద్ది బంగారం ఉన్నాయన్న సమాచారాన్ని తెలుసుకున్నాడని ఈ మేరకు పార్వతీపురం మన్యం జిల్లా ఎండబద్ర గ్రామానికి చెందిన జగము అలియాస్ జగన్ ను రాయగడలోని ఓ కార్యక్రమంలో సూర్యరావు కలుసుకొని చీపురుపల్లి లోని వారణాసి సురేష్ ఇంట్లో డబ్బులు ఉన్న విషయాన్ని సూర్యారావు జగము కు చెప్పి దొంగతనం చేయడానికి ఎవరైనా వ్యక్తులను చూడాలని కోరినట్టు డిఎస్పి వివరించారు. జగము వాళ్ళ అత్తగారి గ్రామానికి చెందిన జ్యోతి అలియాస్ సావిత్రి తో విజయనగరంలో సమావేశమై చీపురుపల్లిలోని వారణాసి సురేష్ ఇంటిలో డబ్బులు, బంగారు ఉన్న విషయాన్ని చెప్పి దొంగతనం చేయడానికి నిర్ధారించుకున్నారు. ఈ క్రమంలో సదరు ఇంటికి సంబంధించిన ఫోటోలు, వీడియోలను సూర్యరావు విజయనగరం జ్యోతి కి వాట్సాప్ ద్వారా పంపించారని తెలిపారు. అప్పటికే జ్యోతికి రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పరిచయం ఉన్న దేవరపల్లి మండలం సంగాయగూడెం కు చెందిన వెంకటేశ్వరరావుకు చీపురుపల్లిలోని సురేష్ ఇంట్లో డబ్బులు బంగారం ఉన్న విషయం చెప్పి ఆ ఇంటి తాలూకా ఫోటోలు వీడియోలు వాట్సాప్ ద్వారా పంపించడంతో వెంకటేష్ ఆమె చెప్పింది నమ్మి దొంగతనం చేయాలని నిర్ధారించుకుని సదరు డబ్బులు, బంగారం ఉన్న విషయం అంతకుముందే రైస్ పుల్లింగ్, రాగి కాయిన్స్ వంటి విషయాల్లో పరిచయం ఉన్న కృష్ణా జిల్లా బంటుపల్లి పెద్ద తుమ్మిడి గ్రామంకు చెందిన నాగరాజ్ కు చెప్పి అతనికి వాట్సాప్ ద్వారా ఇంటి వీడియోలను ఫోటోలను పంపించడం జరిగిందన్నారు. నాగరాజు ఇదే విషయమై బాపట్ల జిల్లాకు చెందిన నాజుల బాబు అలియాస్ వజ్రాల బాబు ఈ సమాచారం అందజేసి దొంగతనం చేయాలని నిర్ధారించుకున్నారు. ఇందుకుగాను ఖర్చులు నిమిత్తం రూ.3 వేల ఫోన్ పే చేసిన అనంతరం నాజుల బాబుకు ఇదివరకు ఏలూరులో దొంగతనం చేసినప్పుడు పరిచయమైన పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం ఆకివీడు గ్రామానికి చెందిన వంగర శ్రీనివాసరావు ఉరవ కైకలూరు శ్రీను కి సమాచారం అందజేసి దొంగతనం చేయడానికి ఒప్పించారన్నారు. కైకలూరు శ్రీను తన వెంట కిషోర్ అనే వ్యక్తిని తీసుకువస్తానని చెప్పగా వజ్రాల బాబు సరే అనడంతో దెందులూరు మండలం మందూరు గ్రామానికి చెందిన శ్యామ్ కుమార్ ని తీసుకుని రాజమండ్రి రైల్వే స్టేషన్ కు ముఠా సభ్యులు చేరుకోవడం అక్కడనుండి వంగర శ్రీను విజయవాడకు చెందిన కిషోర్లను కలుసుకొని కైకలూరు వెంకటేశ్వరరావు ఫోన్ చేయగా వెంకటేశ్వరరావు మనోజ్ కలిసి వైట్ కలర్ కార్లో వచ్చి ముఠా సభ్యులను తీసుకొని విజయనగరం చేరుకొని ముఠా సభ్యులైన వెంకటేష్ జ్యోతులకు ఫోన్ చేసి ఓ ప్రైవేటు రెస్టారెంట్లో దొంగతనం చేయుటకు ప్రణాళిక రచించారు. దొంగతనం జరపవలసిన ఇంటిలో ఇద్దరి ముసలి వాళ్లు ఉంటారని, మొదటి గది నుండి 2వ గదిలోకి వెళ్లిన తరువాత బెడ్ రూమ్ కింద గ్రిల్స్ మెట్లు ఉంటాయని మెట్ల ద్వారా కిందకి వెళితే అక్కడ అండర్ గ్రౌండ్ నందు సంచులతో డబ్బులు ఉంటుందని సూర్య రావు ద్వారా సమాచారం తెలుసుకున్నారు. అదే రోజ సాయంత్రం విజయనగరంలో జ్యోతి, వజ్రాల బాబు, జగన్, కిషోర్, డ్రైవర్ మనోజులు ముందుగా చీపురుపల్లిలోని దోపిడీ జరపవలసిన ఇంటి చుట్టూ రెక్కీ నిర్వహించారని, అనంతరం వీరు పథకం ప్రకారం రాత్రి ఒంటిగంట సమయంలో దోపిడి జరపవలసిన ఇంటి వద్దకు కారులో చేరుకున్నారన్నారు. అక్కడనుండి కారులో వెంకటేశ్వరరావు, డ్రైవర్ మనోజ్ లు వెళ్ళిపోగా నాజుల బాబు, శ్యామ్, కిషోర్, శ్రీను ఇంటి వెనుక భాగం నుండి గోడ పైకెక్కి మొదటి ఫ్లోర్ లో ఉన్న ఉత్తర ద్వారం ద్వారా డోర్ ను బ్రేక్ చేసి కిషోర్ తనతో పాటు తెచ్చుకున్న రెండు ఇనుపరాడ్లను ఉపయోగించి దోపికి పాల్పడ్డారని డీఎస్పీ రాఘవులు తెలిపారు. మొదటి ఫ్లోర్లో వారి



సమాచారం మేరకు ఎటువంటి నగదు బంగారం లభించకపోవడంతో గ్రౌండ్ ఫ్లోర్ కి చేరుకున్న సమయంలో అలికిడి కావడంతో నిద్రిస్తున్న ఇద్దరు వృద్ధ మహిళలు కేకలు వేయడంతో దొంగలు వారు వెంట తెచ్చుకున్న ఇనుపరాడ్ల తో వారిపై దాడి చేసి గాయపరిచారు. ఈ ఘటనలో సుమారు 65 సంవత్సరాల వయసు పైబడ్డ వారణాసి కస్తూరి, వైస్ రాజు చిట్టి తల్లి లు తీవ్రంగా గాయపడి, రక్తపు మడుగులో పడి ఉండగా ఇంటిలో గల బీరువాలు కబోర్డను పరిశీలించినప్పటికీ ఎటువంటి నగలు, డబ్బు కనిపించకపోవడంతో మహిళలు ఒంటిపై గల నగలను దొంగిలించి మరో మారు వృద్ధ మహిళల పై దాడి జరిపి అక్కడే ఉన్న కారం డబ్బాలను పోలీస్ జాగిలాలకు వాసన తెలియకుండా రక్తపు మరకల పై కారాన్ని జల్లి అక్కడ నుండి జారుకున్నారని చెప్పారు. ఈ సంఘటనలో దోపిడీ దొంగలకు లభించిన కొద్దిపాటి బంగారం, వెండి వస్తువులను తీసుకొని తరువాత తామంతా కలిసి వాటాలు పంచుకోవాలన్న ఉద్దేశంతో ఈనెల 28న విజయనగరంలోని గతంలో కలుసుకున్న ప్రాంతంలోనే మళ్లీ కలుసుకొని దోపిడీ చేసిన సొత్తును పంచుకోవాలని నిర్ణయించుకున్నారు. దోపిడీ జరిగిన నాటినుండి జిల్లా ఎడిషనల్ ఎస్పి ఆధ్వర్యంలో బృందాలుగా ఏర్పడి దోపిడీకి పాల్పడిన ముఠా సభ్యులు వివరాలను తెలుసుకున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ శంకర్రావు, చీపురుపల్లి ఎస్సై ఎల్ దామోదర్ రావు, గరివిడి ఎస్సై బి లోకేశ్వరరావు, బుదరాయవలస ఎస్ఐ జె లోకేష్, పోలీస్ సిబ్బంది త్వరితగతిన దొంగతనం కేసును చేదిస్తూ దోపిడి ముఠాను పట్టుకున్నారన్నారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్న పోలీసు సిబ్బందిని డీఎస్పీ రాఘవులు అభినందించారు. ఈ మేరకు పోలీస్ సిబ్బంది పనితీరును ప్రశంసిస్తూ ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని డిఎస్పి వివరించారు. ఈ సమావేశంలో చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం మండలాల ఎస్ఐలతో పాటు, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఉపాధిహామీ సిబ్బంది పనితీరుపై

# సభ్యులు ధ్వజం



- ఎంపీపీ రామారావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం
- విధులకు డుమ్మా కొడుతున్న పలువురు ఉపాధి సిబ్బంది
- అయినా పట్టించుకోని ప్రోగ్రాం అధికారి (ఎంపీడీవో)
- ఉపాధి ఏపివో పనితీరుపై ఎంపీపీ తీవ్ర అసంతృప్తి

**గరుగుబిల్లి, మే 29, మేజర్ న్యూస్:** విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది పనితీరు పట్ల మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావుతో పాటు పలువురు సభ్యులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.గ్రామపంచాయతీల్లో చేపడుతు న్న ఉపాధి హామీ పథకం పనులు విషయంలో కనీసం స్థానిక ప్రజా ప్రతి నిధులకు కనీసం తెలియ జేయ కుండా నిర్లక్ష్యంగా విధులు నిర్వహి స్తున్నారని ఎంపీపీ రామారావుతో పాటు సంతోషపురం గ్రామ పంచా యతీ సర్పంచ్ అంబటి తవిటి నాయుడు (రాంబాబు) ప్రశ్నించారు. అలాగే గోశాలలు నిర్మాణం చేపట్టి సంవత్సరం పైబడుతున్నప్పటికీ ఇంతవరకు బిల్లులు చెల్లించక పోవ డం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశా రు.మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం సర్వసభ్య సమావేశం గురువారం మండల పరిషత్ అధ్య క్షులు ఉరిటి రామారావు అధ్యక్షతన జరిగింది.ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న సాంకేతిక సహాయకులుతో పాటు,ఏపీఓకి మూమెంట్ రిజిస్టర్ ను అమలు చేయాల్సి ఉంది.అయినప్పటికీ ఈ విషయంలో మండల పరిషత్ అభి వృద్ధి అధికారి మెతక వైఖరి వహిస్తూ సిబ్బంది బాధ్యత రాహిత్యంగా విధు లు నిర్వహించడానికి కారకులయ్యా రని పలువురు సభ్యులు తీవ్రస్థాయి లో ధ్వజమెత్తారు.మండల పరిధిలో ని ఆయా గ్రామాల్లో అమలు జరుగు తున్న ఉపాధి హామీ పథకం పనులు విషయం ప్రజా ప్రతినిధులకు తెలి యజేయకుండా నిర్లక్ష్యంగా ఉన్న ఉపాధి సిబ్బందిపై కఠినంగా వ్యవ హరించాలని ఎంపీపీ రామారావు తోపాటు పలువురు సభ్యులు ఎంపీ డీవో దృష్టికి తీసుకువచ్చారు.మండ ల వ్యవసాయ శాఖ అధికారి రేగిడి విజయభారతి మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ చేయడానికి సంబంధించి రైతు లుకి అవసరమైన వరి విత్తనాలను సిద్ధం చేయనున్నామని తెలియ జేశారు.ఈసమావేశంలో ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు, ఉప ఎంపీపీ బి లక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు),మరడాన సింహాచలం నాయుడు, చింతల రూపవతి, ఎంపీడీవో జి పైడితల్లి,రావుపల్లి సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్), కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి గొట్టాపు సుగుణ కుమారి, విద్యుత్ శాఖ ఏఈ బడే శ్రీనువాసనాయుడు పాల్గొన్నారు.

### ఏపీలో ఒక రోజు ముందుగానే పింఛన్ పంపిణీ: ఎంపిడిఓ రవికుమార్



**బొబ్బిలి, మే 29, మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ప్రభుత్వం ఒకరోజు ముందుగానే పంపిణీ చేయడం జరిగిందని ఎంపిడిఓ పి. రవికుమార్ తెలిపారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ జూన్ 1న ఆదివారం కావడంతో మే 31న ఉ.7 గంటలకే సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్ డబ్బులు అందజేస్తారు. ఇప్పటికే ఆయా సచివాలయం సిబ్బంది కి తెలియజేయడం జరిగిందని తెలిపారు.

## మార్గమధ్యలో ప్రసవించిన గిరి మహిళ



**డుంబ్రిగుడ, మే 29, మేజర్‌న్యూస్:** మార్గమధ్యలో ప్రసవించిన సంఘటన దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పోతంగి పంచాయతీ పనసపుట్టు గ్రామానికి చెందిన గొల్లూరి లక్ష్మి అనేగిరి మహిళకు గురువారం పురిటి నొప్పులు రావడంతో వారి కుటుంబీకులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. అంబులెన్స్ కోసం గ్రామం నుంచి రోడ్డు మార్గాన తీసుకు వెళ్తుండగా అంబులెన్స్ రాకముందే మార్గమధ్యలోనే ప్రసవించినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె ప్రసవించిన తర్వాత తల్లి, బిడ్డ కూడా క్షేమంగా ఉన్నారని కుటుంబీకులు తెలిపారు.

## విద్యార్థులకు మ్యూజికల్ చైర్ పోటీలు




**డుంబ్రిగుడ, మే 29, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం శాఖ గ్రంథాలయంలో సమ్మర్ విజ్ఞాన శిబిరంలో భాగంగా గ్రంథాలయ శాఖ అధికారిని శెట్టి. సునీత ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ముగింపు రోజున బహుమతులు ప్రధానం చేస్తామని ఆమె చెప్పారు. గ్రంథాలయ శాఖ సిబ్బంది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## కాంపోస్ట్ పిట్స్ నిర్మాణాలను వేగవంతం చేయాలి



**కోటబొమ్మాళి, మే 29, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వస్తున్న కాంపోస్ట్ పిట్సు అలాగే రైతులు పొలాల్లో నిర్మించే ఫారం ఫాన్స్ నిర్మాణాలను మండలంలో గల 38 పంచాయతీల్లో వేగవంతం చేయాలని స్థానిక ఎంపీడీవో కె. ఫణీంద్ర కుమార్ అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశం మందిరంలో ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులకు నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మంగా తీసుకున్న రైతులకు ఉపయోగపడే ఫారం పండ్స్. కాంపోస్ట్ నిర్మాణాన్ని పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏపీవో జి.హరి ప్రసాద్. ఈసీ టి. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు 11కేవీ తాళ్లవలస ఫీడర్ పై విద్యుత్ అంతరాయం

**భీమునిపట్నం, మే 29, మేజర్‌న్యూస్:** విశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్ పోలాకి శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు 33/11కేవీ తాళ్లవలస సబ్ స్టేషన్ లో 11కేవీ తాళ్లవలస టౌన్ మరియు 11కేవీ తాళ్లవలస రూరల్ ఫీడర్ పై ఇంటర్ లింకింగ్ వర్క్ మరియు చెట్లు కొమ్మలు తొలగింపు కారణంగా ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడనని ఎ.ఇ. తెలిపారు. గొల్లల తాళ్లవలస, కొంగరాణి కల్లాలు, ఎతపేట తిరుమల రోడ్, చిన్నిపేట, ఎన్. ఆర్. ఐ.డబల్ రోడ్డు, లెజెండ్ లేఔట్, మహిత లేఔట్, వానుముపేట మరియు వలందపేట ఏరియా గల ప్రాంతాలకు కు విద్యుత్ సరఫరా లో అంతరాయము కలుగును. కావున విద్యుత్ వినియోగ దారులు మాతో సహకరించవలసిందిగా కోరుచున్నారు.

## విశాఖ ఆర్థోపెడిక్ సీనియర్ వైద్యుడికి అరుదైన గౌరవం



**విశాఖపట్నం, మే 29, మేజర్‌న్యూస్:** తాను సమర్పించిన 3 శాస్త్రీయ పరిశోధక కథనాలు ఈ ఏడాది సెప్టెంబర్లో స్పెయిన్ దేశం మాడ్రిడ్లో జరగనున్న ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ ఆర్థోపెడిక్ సర్జరీ అండ్ ట్రామాటాలజీ ఆర్థోపెడిక్ వరల్డ్ కాంగ్రెస్ సమావేశాల్లో ప్రదర్శనకు ఆమోదించారని నగరంలోని అపోలో ఆసుపత్రి ఆర్థోపెడిక్ ప్రొఫెసర్ అండ్ హెచ్ఒడి డాక్టర్ అబ్దుల్ డి ఖాన్ తెలిపారు. ఎస్ఐసిఒటి ఆర్థోపెడిక్ వరల్డ్ కాంగ్రెస్లో ప్రెజెంటేషన్ కోసం వీటిని ఆమోదించడం తనకు లభించిన అరుదైన గౌరవంగా భావిస్తున్నా న్నారు. ఈ శాస్త్రీయ కథనాల్లో తాను మన రాష్ట్రంలోనే మొదటి సారిగా చేసిన అరుదైన, వినూత్న శస్త్రచికిత్సలు ఉన్నాయన్నారు. వాటిలో భుజం స్నాయువు చీలిక కోసం రీ జెనెటిన్ బయో ఇంప్లాంట్, మోకాలి పాక్షిక ఎసిఎల్ (యాంటీరియర్ క్రూసియేట్ లిగమెంట్) చీలిక కోసం ఆర్ఎఫ్ఏస్ (రేడియోఫ్రీక్వెన్సీ థర్మల్ ష్రింకేజ్) ఆర్థ్రోస్కోపిక్ శస్త్రచికిత్సలు చేయించుకున్న రోగులు మరియు మోకాలి ఆస్టియో ఆర్థరైటిస్ కోసం బిఎంఎసి (బోన్ మ్యారో ఆస్పిరేట్ కాన్సంట్రేట్) ఇంజెక్షన్లు చేయించుకున్న రోగులు ఉన్నారని చెప్పారు. ఈ ఆధునిక చికిత్సలు చేయించుకున్న రోగులు వేగంగా, బాగా కోలుకుని అదే రోజు డిశ్చార్జ్ అయ్యారని చెప్పారు.

## ఎస్డిఎంఎఫ్ నిధులను వెనక్కి రప్పించాలి: కృష్ణమూర్తి



**గుమ్మలక్ష్మీపురం, మే 29, మేజర్ న్యూస్:** తోటపల్లి ఎడమ కాలువ ఎస్డిఎంఎఫ్ నిధులతో అధికారులు పెద్ద ఎత్తున దుర్వినియోగానికి పాల్పడ్డారని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.కృష్ణమూర్తి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, తోటపల్లి ఎడమ కాలువ ఆధునీకరణ పనులకై మంజూరైన 23.54 లక్షల నిధుల పనులు జరిగినట్లు, ఎం.బుక్లో నమోదు చేసి, బిల్లులు చెల్లించాలని పై అధికార్లకు పంపించినట్లు, బిల్లులు చేసుకొనేందుకు స్కెచ్ చేసినట్లు పలు పత్రికల్లో వచ్చిన వార్తలపై శాఖ డిఇని వివరణ కోరడం జరిగిందని, దీనిపై డిఇ స్పందిస్తూ బిల్లులు తయారు చేయడం వాస్తవమేనని, అందుకు కారణం మార్చి నెలాఖరుకల్లా పనులు పూర్తి చేయాలని, లేకుంటే నిధులు వెనక్కి పోయే పరిస్థితి ఉన్నందున, కాలవ పనులు జరిగినట్లు ఎం.బుక్కులో రాయడం జరిగిందని డిఇ తెలిపారని అన్నారు. ఇది చాలా పెద్ద కుట్రలో భాగమేనని మండిపడ్డారు. నెలాఖరుకి తోటపల్లి ఎడమ కాలువ నిధులు వెనక్కి వెళ్లిపోకుండా, పనులు జరిగినట్లు లెక్కలు చూపి ఆ నిధులను వాడుకొనే ఉద్దేశ్యంతోనే ఈ తప్పుడు పని చేసినట్లు స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. డిఇ చెప్పినట్లు నిజమైతే గతంలో మంజూరైన తోటపల్లి ఎడమ కాలువ ఆధునీకరణ నిధులు కూడా వెనక్కి పోవడంతో, పనులు అర్ధాంతరంగా నిలిచిపోయిందని, ఇలాంటి ఘన కార్యం చేపట్టి, నిధులను ఎందుకు నిలబెట్టలేకపోయారని ప్రశ్నించారు. డిఇ చెప్పిన కాకమ్మ కథలను ప్రక్కన పెట్టి తక్షణమే ఎస్డిఎంఎఫ్ నిధులు దుర్వినియోగానికి కుట్ర చేసిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే దీని వెనక ఉన్న కుట్ర దారులను గుర్తించి తగు క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బొర్రాగుహల వద్ద పర్యాటక యోగ



(యోగాసనాలు చేస్తున్న అధికారులు,ఎమ్మెల్యే)

**అరకులోయ, మే 29, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రముఖ పర్యాటక కేంద్రం బొర్రాగుహల వద్ద యోగా సాధన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. యోగాంధ్ర సాధనలో భాగంగా బొర్రా గుహల ముఖ ద్వారం వద్ద 1100 మందితో యోగాసనాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ యోగ సాధన కార్యక్రమాన్ని పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న అల్లూరి సీతారామరాజు జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్,ఐటీడీఏ ఇన్చార్జి పిఓ డాక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ ప్రజలందరూ యోగా సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి 4,32,545 మంది ప్రజలు యోగాలో భాగస్వాములు కావలసి ఉండగా, ఇప్పటివరకు1,54,421 మంది మాత్రమే నమోదు చేసుకున్నారని ఆయన చెప్పారు.మిగిలిన వారు త్వరితగతిన నమోదు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ట్రైనీలుగా3,168 మంది నమోదు చేసుకోవాల్సి ఉండగా,1,921 మంది మాత్రమే నమోదు చేసుకున్నారన్నారు.ఈ మేరకు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు, తహసిల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి ట్రైనీల పేర్లు నమోదు చేయాలని ఆయన సూచించారు.అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా 854కి పోటీలు నిర్వహించగా,వారిలో కొందరు విజేతలుగా నిలిచి పోర్టల్లో నమోదు చేసుకున్నట్లు డాక్టర్ ఎం.జె.అభిషేక్ గౌడ తెలిపారు. అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం.మత్స్య లింగం,పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్,అనంతగిరి ఎంపీపీ శెట్టి.నీలవేణి, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల కార్యనిర్వాహకులు,విద్యార్థులు,పర్యాటకులు పాల్గొన్నారు.

## తిరుమల సన్నిధిలో టిడిపి నాయకులు



**ఆమదాలవలస, మే 29, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణానికి చెందిన టిడిపి నాయకులు గురువారం శ్రీవారి సన్నిధిలో వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీ మాజీ చైర్పర్సన్ తమ్మినేని గీత, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్, టిడిపి పట్టణ అధ్యక్షులు సంపద రావు మురళి, టిడిపి నాయకులు బోర గోవిందరావు, కూన ఆంజనేయులు వీఐపీ బ్రేక్ సమయంలో స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. నియోజకవర్గంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని దర్శించుకొని, పూజలు నిర్వహించారు.

# జగన్ బ్లాక్‌మెయిల్ రాజకీయాలు ఆపాలి

**- వైసీపీ కార్యకర్తలు జగన్ రెడ్డి మాయలో పడొద్దు**

**- తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్**



**ఆమదాలవలస, మే 29, మేజర్‌న్యూస్:** వైఎస్ జగన్ బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారని, ఎవరెవరు ఏ అక్రమాల్లో ఉన్నారో తెలుసునని బెదిరింపులకు దిగుతున్నారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ తీవ్ర ఆరోపణలు చేశారు. గురువారం ఆముదాలవలస టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వైసీపీ కార్యకర్తలు జగన్ మాటలు విని వారి కుటుంబాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. జగన్ మాటలు నమ్మొద్దని, ఆయన రాజకీయ శైలి రౌడీయిజమని ధ్వజమెత్తారు. తాజాగా కడపలో ప్రారంబమైన తెలుగుదేశం మహానాడు అద్భుతంగా జరుగుతోందని, ఈ ఉత్సాహాన్ని చూసి వైసిపి నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని విమర్శించారు. మేళా తరహాలో జరుగుతున్న మహానాడుకు బహుళ ప్రజల సమీకరణ, ఉత్సాహం, క్రమశిక్షణతో వైసిపి నేతల్లో అసహనం పెరిగిందని తెలిపారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టే పనిలో కూటమి ప్రభుత్వం ఉన్నదని, పాలన సవ్యంగా సాగుతోందని అభిప్రాయపడ్డారు. తెలుగు ప్రజల గర్వంగా నిలిచే ఎన్టీఆర్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు జీఓ విడుదల చేయడం తెలుగు జాతికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ప్రతి తెలుగువాడు దీన్ని హర్షించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థికి బంగారు పథకం




**మెలియాపుట్టి, మే 29, మేజర్‌న్యూస్:** మెళియాపుట్టి మండల కేంద్రానికి చెందిన పొట్నూరు అనిరుద్ కుమార్ అంతర్జాతీయ స్థాయి స్కేటింగ్ లో ప్రతిభ కనబరిచినట్టు తల్లిదండ్రులు పొట్నూరు నవీన్ కుమార్,మీనాక్షి తెలిపారు. గురువారం వారు పత్రికలకు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న తమ కుమారుడు పొట్నూరు అనిరుధ్ కుమార్ చదువుతో పాటు స్కేటింగ్‌లో రాణిస్తుండడంతో జీ .వెంకటనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ ఇప్పించామని తెలిపారు..అంతర్జాతీయ స్థాయిలో శ్రీలంకలో అంతర్జాతీయ రోల్ బాల్ ఫెడరేషన్ వారు నిర్వహించిన చాంపియన్ షిప్ లో బంగారు పతకాన్ని గెలుపొందారు. దేశానికి మరిన్ని పథకాలు సాధించాలని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు విద్యార్థి అనిరుద్ కుమార్ కు అభినందించారు.

# క్రీడలు తో మానసిక ఉత్తేజం



**నందిగాం, మే 29, మేజర్‌న్యూస్:** నందిగాం శాఖా గ్రంథాలయం లో గురువారం వేసవి విజ్ఞాన శిబిరం ఏర్పాటు చేసినట్టు గ్రంథ పాలకుడు ఉదయ్ కిరణ్ చెప్పారు.తన ఆద్వర్యం లో జూనియర్, సీనియర్ విద్యార్థులు తో "ఇండోర్ గేమ్స్ "నిర్వహించారు. మొబైల్స్ , టెలివిజన్ పరికరాలను దూరంగా ఉంచుతూ గ్రంథాలయంలో విలువైన సమాచారం గల పుస్తకాలను పఠనం చేస్తూ, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్రీడలు మానసిక వికాసానికి, ఉత్తేజాన్నికి ఎంతగానో దోహద పడతాయని అన్నారు. హేయకురాలు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# యోగ సాధనతోనే సత్వగుణం

**- ఉపమాక ఆలయ ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు**



**నక్కపల్లి, మే 29, మేజర్‌న్యూస్:** యోగా అనేది మన భారతీయ వారసత్వ సంపదని, యోగ సాధనతో మనిషి జీవనశైలిలో అనూహ్యమైన మార్పులు సంభవిస్తాయని, చక్కని ఆరోగ్యంతో పాటు, మనసు,బు ద్ధి, ఆలోచనల్లో కూడా పరిశుభ్రమైన మార్పులు కన్పిస్తాయని ఉపమాక దేవస్థానం ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు చెప్పారు. గురువారం ఉపమాక దేవస్థానం వద్ద యోగాంధ్ర 2025 కార్యక్ర మంలో భాగంగా యోగా ప్రొటోకాల్ ఆసనాలు సాధన చేస్తున్న ఉద్యోగులనుద్దేశించి ఆయన మాట్లాడారు. యోగా, ప్రాణాయామం, ధ్యానంతో సత్వగుణం అలవడుతుందని, దీని వల్ల మనిషి అరిషడ్వర్గాలకు దూరంగా వుంటాడని, అప్పుడే మానసిక ప్రశాంతత, ఉల్లాసం కలుగుతుందన్నారు. పురాతనం నుంచి హిందూ సంప్రదాయంలో పలు ఆలయాలు, గృహాల్లో చేస్తున్న పూజల్లో కూడా యోగసనాలు, ప్రాణా యామం, అనేక ముద్రలు కూడా వున్నాయని ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ఎంపీడీవో డీ సీతారామరాజు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఉద్యోగులంతా చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు. ప్రజలందరికీ చక్కని ఆరో హగ్యం కలగాలన్న ఉద్దేశంతో చేపడుతున్న ఈ యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కా వాలని పిలుపునిచ్చారు. ఉపమాక ఆలయం వద్ద మూడో రోజు సుమారు 200 మంది ఉద్యోగులకు యోగా గురువు రాంబాబు, మాస్టర్ ట్రైనీలు ఎన్వీఎస్ ఆచార్యులు, ఆదిత్య రుత్విక్ ప్రొటోకాల్ యోగాస నాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో ఉపమాక ఆలయ మాజీ చైర్మన్ కొప్పిశెట్టి కొండబాబు, పలు ప్రభుత్వశాఖల అధికారులు పాల్గొన్నారు.

11 సచివాలయాల్లో యోగా పోటీలు మండలంలోని ఉపమాక, జానకయ్యపేట, నక్కపల్లి-1, నక్కపల్లి -2, వేంపాడు, పెదదొడ్డిగల్లు, దేవవరం, రేబాక, ఉద్దండపురం, చినదొడ్డిగల్లు జానకయ్యపేట గ్రామాల్లో గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ యోగా పోటీలను నిర్వహించారు. చినదొడ్డిగల్లు గ్రామంలో వైస్ ఎంపీపీ వెలగా ఈశ్వరరావు మఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉపాధ్యాయుడు వెంకట రమణ మాస్టారు సెక్రటరీ రాజశేఖర్ ఆధ్వర్యం లో యోగాంధ్రపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో సుమారు 30 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మిగిలిన గ్రామాల్లో నిర్వహించిన యోగా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను కూడా అందజేశారు.

# నేడు విద్యుత్ ఉండని గ్రామాలు



**అచ్చుతాపురం, మే 29, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం:విద్యుత్ నిర్వహణ పనుల్లో భాగంగా పలు ప్రాంతాలలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ శ్రీనివాసరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 11కెవి ఫీడర్ పరిధిలోని వెస్ట్రన్ సెక్టార్ ఇండస్ట్రియల్ ఏరియా,బ్రాండిక్స్ అపెరల్ సిటీ ఇండస్ట్రియల్ ఏరియా,చిప్పాడ,పూడిమడక, కడపాలెం,జాలరి పాలెం, కొండపాలెం, సీతాపాలెం, బార్క్, ఐఓసిఎల్, ఐటెక్, అభిజిత్ ఐఆర్ఈఎల్, ఏపీఐఐసీ వాటర్ ట్యాంక్,ఆర్సిఎల్ వెస్ట్రన్ సెక్టార్ ఇండస్ట్రియల్ ఏరియా,వన్ స్టాప్ బిల్డింగ్ తదితర ప్రాంతాలలో 30వ తేదీ శుక్రవారం ఉదయం 9గంల నుంచి సాయంత్రం 5 గంల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. సమస్యను గుర్తించి వినియోదారులు తమకు సహకరించాలని ఏఈ కోరారు.

# అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో వసతి గృహాన్ని నిర్మించండి



**పాతపట్నం, మే 29, మేజర్‌న్యూస్:** విరామ సమయంలో సంస్థ సిబ్బంది విశ్రాంతి తీసుకునేందుకు వసతి గృహము లేనందున విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది విరామ సమయాలలో ప్రైవేటు గృ హం లో ఉంటూ సరియైన వసతులు లేక ఇబ్బందులు పడుతూ ఉన్నారు అని ప్రయాణికుల విశ్రాంతి భవనం ఆవరణలోనే వసతి గృహాన్ని నిర్మించి ప్రస్తుతం సంస్థ సిబ్బంది ఎదుర్కొంటున్న ఈ సమస్యను పరిష్కరించాలని శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఇంజనీరింగ్ విభాగములో విధులు నిర్వహిస్తున్న శ్రీ కే జగదీష్ గారిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సమాజ సేవకుడు మరియు ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బి నారాయణమూర్తి వారి కార్యాలయంలో కలిసి లిఖితపూర్వకముగా కోరారు పాతపట్నం ప్రాంతము అధిక జనాభా కలిగిన సువిశాల భూభాగము ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలు ఎక్కువగా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నడిపే బస్సుల పైనే ఆధారపడి ప్రయాణం సాగిస్తూ ఉంటారు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర భూభాగానికి ఆఖరిగా ఉన్న మరియు ప్రసిద్ధ మహేంద్ర తనయ నది పరివాహక ప్రాంతంలో ఆనాడు నిర్మించిన ప్రయాణికుల విశ్రాంతి భవనము నుండి దూర ప్రాంతాలకు, దూర ప్రాంతాల నుండి ఈ విశ్రాంతి భవనాన్ని కలుపుతూ దూర ప్రాంతాలకు అనేక బస్సులు ప్రజలకు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ ఉన్నవి అందులో కొన్ని బస్సులు రాత్రి వేళ ఇక్కడ బస్సు చేస్తూ ఉన్నవి విశ్రాంతి తీసుకునేందుకు సంస్థ వసతి గృహము లేనందున విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది ప్రైవేటు గృహంలో ఉంటూ సరియైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు ప్రస్తుతం ఆహ్లాదకరమైన వాతావరణంలో అభివృద్ధి చెందుతున్న ఈ ప్రయాణికుల విశ్రాంతి భవనం పూర్తిస్థాయిలో ఆధునికీకరణ చేయడం జరిగింది. అందువలన ఈ ప్రదేశంలో సిబ్బంది కొరకు వసతి గృహాన్ని నిర్మించాలని కోరడం జరిగింది అదేవిధంగా ప్రయాణికుల విశ్రాంతి భవనం ఆవరణలో సంబంధము లేని వాహనాల ప్రవేశం వలన ప్రయాణికులు మరియు విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది కూడా ఇబ్బందులు పడుతూ ఉన్నారు మరియు ప్రమాదాలకు గురి అయ్యే పరిస్థితులు ఉన్నందున పూర్తిస్థాయి రక్షణ గోడను నిర్మించాలని కోరడం జరిగింది అందుకు వారు సానుకూలంగా స్పందిస్తూ ఈ సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హామీ ఇచ్చారు అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సమాజ సేవకుడు మరియు ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బి నారాయణమూర్తి అన్నారు.

# మిత్రుడు కుటుంబాన్ని ఆదుకున్న చిన్ననాటి స్నేహితులు



**కోటబొమ్మాళి, మే 29, మేజర్‌న్యూస్:** మండలం విశ్వనాధపురం పంచాయతీ సింహాద్రిపురం గ్రామంలో ఇటీవల అకాల మరణం చెందిన సనపల చక్రధర్ కుటుంబానికి 'మేము ఉన్నాము. మీకేమి కాదని తన తోటి విద్యార్థులు ధ్కెర్యం చెప్పి ఆదుకున్నారు. 1999-2000 విద్యా సంవత్సరం జర్జంగి ఉన్నత పాఠశాల లో 10 వ తరగతి చదువుకున్న విద్యార్థులందరూ తమ మిత్రుని మరణ వార్త విని, ఆయన పిల్లల ఉన్నత చదువుల నిమిత్తం రూ. 80వేలు ఆర్థిక సహాయం అందించి, ఆ కుటుంబానికి మేము ఉన్నామని ధ్కెర్యం చెప్పారు. చక్రధర్ మిత్రులు చేసిన సహాయంకు సింహాద్రిపురం గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయన చిన్ననాటి మిత్రులు గొండు.నారాయణ రావు, గుంట సోమేశ్వరావు, కూన కోటేశ్వరరావు, కిల్లి అరవింద్, తిర్లంగి అప్పలనాయుడు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీకగా కడప దర్గా



**శ్రీకాకుళం, మే 29, మేజర్‌న్యూస్:** మత సామరస్యానికి ప్రతీకగా కడప దర్గా నిలుస్తుందని శాసనసభ్యులు గొండు.శంకర్ అన్నారు. ఈ స్సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కడపలోని పెద్ద దర్గాను సందర్శించానన్నారు. దర్గా వద్ద ఆయనకు ఘనస్వాగతం లభించగా, దర్గా మతపెద్దలు సాంప్రదాయ రీతిలో తలపాగా చుట్టారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి వాటివిశిష్ఠను తెలుసుకున్నారు. కడప పెద్ద దర్గాకు ఒక ప్రత్యేకమైన చరిత్ర ఉందని, మత సామరస్యానికి, జాతీయ సమైక్యతకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. సేవలకు మారు పేరుగా దర్గా పెద్దల ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలను కూడా చేస్తూ, ఇక్కడ నైపుణ్యాభివృద్ధిపై పేద యువతులకు ప్రత్యేక శిక్షణను ఇస్తూ అండగా ఉంటూ, రక్తదాన శిబిరాలను సైతం నిర్వహిస్తున్నారన్నారు. కులమతాల బేధం లేకుండా అందరూ బాగుండాలనే ఉద్దేశ్యంతో సందర్శించానని తెలిపారు.

## ఖరీఫ్ సాగులో మేలైన విత్తన రకాల ఎంపిక అవసరం



**సరుబుజ్జిలి, మే 29, మేజర్‌న్యూస్:** ఖరీఫ్ సాగు చేసే రైతులు మేలైన విత్తన రకాలను ఎంపిక చేసుకోవాలని ఏడిఏ రాజగోపాల్ అన్నారు. సరుబుజ్జిలి మండలం కొండవలస గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయశాఖ సమన్వయంతో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఖరీఫ్ పంట కాలంలో పాటించాల్సిన అంశాలైన విత్తన రకాలు, ఎంపిక, వాటి లభ్యత గురించి రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ అనుబంధ రంగాలలో రైతులు ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందుతున్న రైతు సంక్షేమ పథకాలను వివరించారు. రైతులు శాస్త్రవేత్తల ముఖాముఖి కార్యక్రమంలో రైతులు అడిగిన సందేహాలకు శాస్త్రవేత్తలు బాలకృష్ణ, శైలజ, అనూష సూచనలు చేశారు. వ్యవసాయ అనుబంధ రంగాలైన చేపల పెంపకం, పశుపోషణ, కోళ్ల పెంపకం చేపట్టడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని కెవికె శాస్త్రవేత్త బాలకృష్ణ తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాల క్షేత్రస్థాయి సిబ్బంది, కెవికె, వ్యవసాయ పరిశోధనా మండలి శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

## వరి విత్తనాలు, ఎరువులు సిద్ధం



**కోటబొమ్మాళి, మే 29, మేజర్‌న్యూస్:** ఖరీఫులో వరి సాగు చేసుకొనే రైతులకు సంబందిత రైతు సేవా కేంద్రాలలో సబ్సిడీపై అందించేందుకు విత్తనాలు, ఎరువులు సిద్దంగా ఉన్నాయని విత్తనాలు కావలసిన వారు పేర్లు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎస్. గోవిందరావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ యేడాది ఖరీఫులో వరివిత్తనాలు రాయితీపై రైతులకు అందజేయుటకు ఎంటీయు-7029, బిపిటి-5204, ఎంటీయు-2241, ఎంటీయు-1061, ఎంటియు ం-1064, రకాల విత్తనాలు అన్ని రైతు సేవాకేంద్రాల్లో అందుబాటులో ఉంచటం జరిగిందని, మొదటిసారి వేసే ఎరువులు యూరియ, డీఏపిలు కూడా రైతు సేవా కేంద్రంలో ఉన్నాయని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## ఎన్ వై కె ఆధ్వర్యంలో యోగాసనాల ప్రదర్శన



**శ్రీకాకుళం, మే 29, మేజర్‌న్యూస్:** యోగాంధ్ర 2025 వేడుకల సన్నాహకాల్లో భాగంగా శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో గురువారం ఉదయం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక యోగాసనాల ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నేషనల్ యువత సేవకులు మరియు వివిధ యువజన సంఘాల సభ్యులతో సహా మొత్తం 70 మంది యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. యోగా గురువులు మురళి మరియు టీ. స్వాతి పర్యవేక్షణలో విశాఖ బి కాలనీ సాయిబాబా మందిరం ఆవరణలో జరిగిన ఈ ప్రదర్శనలో పాల్గొన్న యువత, వివిధ రకాల యోగాసనాలను సమర్థవంతంగా ప్రదర్శించి తమ శారీరక దృఢత్వాన్ని, ఫిట్‌నెస్‌ను చాటారు. వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు కె. మురళీధర్ రావు కూడా యువతతో కలిసి యోగాసనాలలో పాల్గొని వారికి స్ఫూర్తినిచ్చారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపు మేరకు జరిగిన ఈ కార్యక్రమానికి నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ కె.వి. ఉజ్వల్, అకౌంట్స్ ఆఫీసర్ డి. శ్రీనివాస్, సెట్ శ్రీ సీఇఓ బి. ప్రసాద రావు హాజరై యువతను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, యోగాను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.

## కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ సోదాలుతో నేర నియంత్రణ చర్యలు



**శ్రీకాకుళం, మే 29, మేజర్‌న్యూస్:** నేర నియంత్రణ చర్యలలో భాగంగా టెక్కలి పోలీసు సబ్ డివిజన్ పరిధిలో పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ సోదాలు నిర్వహించి, విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లో భాగంగా జిల్లాలో టెక్కలి, పాతపట్నం, కొత్తూరు, నరసన్నపేట, కోటబొమ్మాళి పోలిసు స్టేషనులు పరిధిలో సిఐ, ఎస్ఐల అధ్వర్యంలో పోలిసు సిబ్బంది వారి పరిధిలో ఉన్న పలు వార్డు, గ్రామాలలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.గ్రామాల్లో ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేసి ఊరు చివర ప్రాంతాల్లో సోదాలు చేసి అక్రమ మద్యం, గంజాయి, నిల్వలుపై ఆరా తీశారు.పాత నేరస్థులు, ట్రబుల్ మాంగర్స్,కొత్త, అనుమానిత,నేర చరిత్ర కల్గిన వ్యక్తులు ఇళ్లల్లో సోదాలు నిర్వహించి,వారి జీవన విధానం,వృత్తి విధానం పై ఆరా తీసి చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలు అరికట్టి,నేర నియంత్రణ చర్యలు చేపడ్తున్న జిల్లా పోలీసులు.ఈ ఆపరేషన్ తనిఖీల్లో ఏటువంటి,సరైన వాహన పత్రాలు లేని ద్విచక్ర వాహనాలు గుర్తించి, పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడిన సిహెచ్ఒ.. స్పందించిన మంత్రి



**మెలియాపుట్టి, మే 29, మేజర్‌న్యూస్:** మెళియాపుట్టి మండలం చాపర PHC పరిధిలోని బాణాపురం సి హెచ్ ఒ గా విధులు నిర్వహిస్తున్న ఝాన్సీ బుధవారం సీపీఆర్ చేసి ఓ మహిళ ప్రాణాలను నిలబెట్టింది. మెళియాపుట్టి మండలం సుర్జిని గ్రామానికి చెందిన పైల కాంతమ్మ అనే మహిళ గుండెపోటుతో తీవ్ర అస్వస్థతకు గురైంది. ఆ సమయంలో అక్కడే విధుల్లో ఉన్న సి హెచ్ ఒ ఝాన్సీ మహిళకు సీపీఆర్ చేసి ప్రాణాలు నిలబెట్టింది. CPR చేసి ప్రాణాలు కాపాడిన సి హెచ్ ఒ అనే కథనంపై ప్రచురితమైన వార్తకు ఏపీ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గురువారం స్పందించారు. సీహెచ్ఎను అభినందిస్తూ మంత్రి Xలో పోస్ట్ చేసారు.

## సినిమా ధియేటర్ల తనిఖీ..



**నరసన్నపేట, మే 29, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని నాలుగు సినిమా ధియేటర్లను గురువారం సాయంత్రం రెవెన్యూ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఆర్డీవో ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించినట్లు రెవెన్యూ అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా సినిమా థియేటర్ల లైసెన్సులు, ఇతర అనుమతి పత్రాలను తనిఖీ నిర్వహించారు. అనంతరము మరుగుదొడ్లను పరిశీలించి పరిశుభ్రత పాటించవలసిందిగా ఆదేశించారు. ధియేటర్లో నాసిరకమైన నాణ్యతలేని తినుబండారాలు అమ్మకాలు నిర్వహించరాదని హెచ్చరించారు. టిక్కెట్ల ధరలను ప్రేక్షకులకు కనిపించేటట్లు బుకింగ్ కౌంటర్ల వద్ద ప్రదర్శించాలని సూచించారు. ప్రేక్షకులకు సౌకర్యవంతమైన విధంగా ఫ్యాన్లు ఏసీలు పనిచేసేటట్లు చూడాలని నిర్వాహకులకు ఆదేశించారు. సినిమా ధియేటర్ పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత పాటించాలని రెవెన్యూ అధికారులు ఆదేశించారు. సినిమా ధియేటర్లకు ఉండవలసిన లైసెన్సులు సరిగా ఉన్నాయని, పరిశుభ్రత మరుగుదొడ్ల నిర్వహణపై, ధరల పట్టికలు ప్రదర్శన పై సూచనలు ఇవ్వడం జరిగిందని రెవెన్యూ అధికారులు తెలియజేశారు.

## దివికేగిన పాటల కెరటం

### మూగబోయిన గాన కిరీటం - అస్తమించిన రామ్మోహనం





**సంతబొమ్మాళి, మే 29, మేజర్‌న్యూస్:** సంతబొమ్మిళి మండలం ఆర్ సున్నాపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ కళాకారుడు నక్క రామ్మోహన్ రావు (57). గురువారం ఉదయం శ్రీకాకుళం మెడీకవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుండె పోటుతో మృతి చెందారు. రామ్మోహన్ మరణ వార్త తెలియడంతో చుట్ట పక్కల గ్రామాల నుంచి వేలాది మంది ప్రజలు, ప్రముఖులు, కళాకారులు సున్నాపల్లిలోని ఆయన స్వగృహానికి విచ్చేస నివాళు లర్పించారు. రామ్మోహన్ భౌతికంగా లేకపోయినా పాట రూపంలో ఆయన ఎల్లప్పుడూ సజీవంగానే ఉంటారని పలువురు వక్తలు కొనియాడారు. రామ్మోహన్ మరణం ఆయన కుటుంబానికేకాక, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు, పాటల ప్రపంచానికే తీరనిలోటని, పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. పాడిన పాట రెండోసారి పాడకుండా రాత్రి నుంచి ఉదయం వరకు నిర్విరామంగా పాడగల సత్తా కల్గిన గొప్ప కళాకారుడని అన్నారు.

## పురుషోత్తమ నగర్ కాలనీలో కార్డెన్ సెర్చ్

### - సిఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తనిఖీలు



**నరసన్నపేట, మే 29, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని పురుషోత్తం నగర్ కాలనీలో గురువారం వేకువజామున కార్డాన్ సెర్చ్ నిర్వహించారు. నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యములో సారవకోట ఎస్సై , పోలాకి ఎస్సై నరసన్నపేట పోలీస్ సర్కిల్ సిబ్బంది కార్డెన్ సెర్చ్ లో పాల్గొన్నారు. అనుమానితులను, క్రొత్త వ్యక్తులు ఆచూకీ గురించి, గంజాయ రవాణా గురించి, అక్రమ మద్యం నిల్వలు గురించి, ఆరా తీశారు. ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా నడుపుతున్న వాహనాలు గుర్తించి కార్డెన్ సెర్చ్ లో భాగంగా ఆధీనంలో తీసుకున్నారు. 11 ద్విచక్ర వాహనాలకు ఎటువంటి అనుమతి పత్రాలు వాహనదారుల వద్ద లేకపోవడంతో వాటిని పోలీస్ స్టేషన్ కు తరలించి, దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ శ్రీనివాసరావు తెలియజేశారు.